303203

గౌతమి పంపులు
వాడి మీ నీటి సమస్యలను తీర్చుకొనండి
స్టాండర్డు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ
మధుగాలైను, మొగల్రాజపురం, విజయవాడ-2.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 318

విజయవాడ, శనివారం 22-2-1969 THE ANDHRA PATRIKA ఉదయం ★★★ 6 పుటలు 12 పైసలు

ఈశీతకాలమందు
నూర్జహాన్ బ్రిలియన్‌టైన్
చర్మమునకు, కేశరక్షకు
నూర్జహాన్ సెంట్సు కంపెనీ... విశాఖపట్నం.

పాక్ అధ్యక్ష పదవికి తిరిగి పోటీ చేయనని అయూబ్ ప్రకటన

ఈనిర్ణయంవల్ల రాజకీయ అనిశ్చితి

ప్రతిష్టంభన పరిష్కార కృషి విఫలమైతే త్వరలో ఎన్నికలకు వీలుగా రాజ్యాంగం సవరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: వచ్చే సంవత్సరం అధ్యక్షుడి పదవికి జరిగే ఎన్నికలలో తాను అభ్యర్థిగా నిలబడేదీలేదు లేదని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడు ప్రకటించారు.

పాకిస్థాన్ ప్రజలను ఉద్దేశించి రేడియో ద్వారా ప్రసంగిస్తూ, తాను ఈ నిర్ణయం తుదినిర్ణయమని. దీనికి తిరుగు లేదని స్పష్టం చేశారు.

10 కోట్ల మంది పాకిస్థాన్ ప్రజలు తనకు వారసుడుగా తమ ఇష్టంవచ్చిన వ్యక్తిని అధ్యక్షులుగా ఎన్నుకోవచ్చునని కూడా అయూబ్ చెప్పారు.

ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న రాజకీయ క్లిష్ట పరిస్థితిని నివారించడానికి ప్రతిపక్ష నాయకులందరిని కూడగట్టుకొని ఒక పరిష్కారం సాధించేందుకు తాను ఇప్పుడు చేస్తున్న ప్రయత్నం గనుక విఫలమైనట్లయితే ఎన్నికలు ఆలస్యం కాకుండా త్వరలోనే రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ముందు ఉంచుతానని అయూబ్ హామీ ఇచ్చారు.

గద్గదిక స్వరంలో రేడియోలో ప్రసంగిస్తూ 1965లో ఎన్నికలు అయినవెంటనే, నాతరువాత ఈ పదవిని నిర్వహించడానికి మరొకరు సంసిద్ధంగా ఉండాలని చెప్పి ఉన్నాను. ప్రజాస్వామికమైన ఎన్నికలు జరిపించేందుకు మనం ఒక పద్ధతిని అవలంబించాలి, మీరు మీ ఇష్టంవచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశం ఉండాలి. ఆ పని చేయుగలిగేట్లుగా భగవంతుడు మనకు తగిన శక్తిని ప్రసాదించుగాక అని ఆయన అన్నారు.

ప్రజాభిష్టానుసారం ఎన్నికలు జరిపేందుకు తగ్గట్లుగా ఆ పద్ధతికి పార్లమెంటు ఆమోదాన్ని పొందడం అవసరం అన్నారు.

10 సంవత్సరాల క్రితం తాను ప్రవేశపెట్టిన రాజకీయవ్యవస్థద్వారా, శాశ్వతంగా తాను అధికారంలో ఉండాలని నిశ్చయించుకున్నట్లు తనపై చేస్తున్న ఆరోపణను ఆయన ఖండించారు. 1965లో భారత—పాకిస్థాన్ యుద్ధానంతరం తాను అధ్యక్ష పదవి నుంచి విరమిస్తానని, మీ ఇష్టం వచ్చిన వారిని అధ్యక్షులుగా ఎన్నుకోవచ్చునని తాను ప్రజలకు చెప్పివున్న సంగతి అయూబ్ జ్ఞాపకం చేశారు.

"పాకిస్థాన్ పరిస్థితి సుస్థిరంగా ఉండాలని, దేశప్రజలు సుఖసౌభాగ్యాలతో తులతూగాలి అన్నదే జీవితంలో నా ఏకైక లక్ష్యం. నేను అధ్యక్షుణ్ణి అయిన తరువాత ఈ లక్ష్య సాధనకే పనిచేస్తూ వచ్చాను. ఈనాడు దేశం చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నది. మనం ఇప్పుడు విఫలమైతే భగవంతుడికి సంజాయిషి చెప్పుకోవాలి, చరిత్ర మనల్ని గర్హించి తీరుతుంది.

ఖుల్నాలో కర్ఫ్యూ

తూర్పు పాకిస్థాన్‌లోని ఖుల్నాలో తిరిగి దుర్వార్తల చర్చలు దహనకాండ ప్రజ్వరిల్లినందున 42 గంటలపాటు కర్ఫ్యూ అమలు జరిపి సైన్యాన్ని పిలిపించడం జరిగిందని పాకు రేడియో ప్రకటించింది. సిల్హట్‌లో నిన్న పోలీసులకు, ప్రదర్శకులకు సంఘర్షణలు జరిగాయి.



'బెంగాల్ రాష్ట్రానికి ఇతోధిక అధికారాలు'

కేంద్రంపై ఒత్తిడి ద్వారా సాధించాలని తమ ప్రభుత్వ లక్ష్యమని అజయ్ ముఖర్జీ

కలకత్తా, ఫిబ్రవరి 21 : పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి ఇంకా ఎక్కువ అధికారాలు, ఎక్కువ వనరులు సంపాదించటానికి కృతనిశ్చయమైన ఒత్తిడిని కేంద్రంపై తీసుకురావటానికి కొత్తగా ఎన్నుకోబడిన ఐక్య సంఘటన ప్రభుత్వం పూనుకోగలదని, ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన అజయ్‌ముఖర్జీ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.

యు.ఎన్.ఐ. విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ ముఖర్జీ "కాంగ్రెసేతర ప్రభుత్వాలకు సహకరించగలమన్న ప్రధాని ప్రకటనకు హర్షిస్తున్నామంటూనే "కేవలం మాటలవల్ల ప్రయోజనం లేదని" కూడా వ్యాఖ్యానించారు.

ఆయన ఇలా అన్నారు : "కేంద్ర,రాష్ట్రాల మధ్య సంబంధాలను తిరిగి సవ్యంగా నడ్డుబాటు చేయాలి. రాష్ట్రాలలో ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల అభివృద్ధికి గాను స్వేచ్ఛగా కృషి చేసేటందుకు అనువుగా ఇతోధికమైన వనరులు కల్పించి రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పడాలి".

ముఖ్యమంత్రిగా ఎన్నికైన అజయ్‌ముఖర్జీ తాను మున్ముందు కేంద్రంతో తమకు పేచీలు ఇబ్బందులు రాగలవని అనుకోటం లేదని, "మా హేతుబద్ధమైన కోరికలను తీర్చడంలో కేంద్రం న్యాయంగాను, సబబుగాను వ్యవహరించినంత కాలం ఎట్టి ఇబ్బందిరాద"ని అన్నారు.

బెంగాల్‌లో ఐక్యసంఘటన ప్రభుత్వం దేశ సమైక్యతకు, సార్వభౌమత్వానికి ఎట్టి భంగమూ వాటిల్లజేయని రీతి పనిచేయగలదని ఉద్ఘాటించారు.

"రాష్ట్ర ఆర్థికాభివృద్ధికిగాను పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్థులకు పూర్తి సహకారాన్ని ఇవ్వగలద"ని ఆయన హామీ ఇచ్చారు

ఆయన ఇంకా ఇలా అన్నారు : "మేమ. పరిశ్రమలను పెంపొందించాలని, పారిశ్రామిక శాంతిని కాపాడాలని, ఆ విధంగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనాలని మేము ఎంతో కుతూహలంగా ఉన్నాము".

"ఐక్యసంఘటన ప్రభుత్వం ఆహారోత్పత్తికి, వ్యవసాయాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది. రెండేళ్లలో రాష్ట్రాన్ని ఆహార విషయంలో స్వయం సమృద్ధివంతం చేయాలన్నదే మా ఆకాంక్ష.

ప్రశ్న : కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సుహృద్భావం ఉండగలదని మీరు అనుకుంటున్నారా ?

జవాబు : ఎందుకుండరాదూ ? కేంద్రం ఉండాలనుకుంటే రాష్ట్రంతో ఎంతైనా సుహృద్భావంతో ఉండవచ్చును.

(5వ కాలం తరువాయి)

తెలంగాణా ఆందోళనలో మళ్లీ తీవ్రస్థాయి

రాజధానిలో బస్సులపై విపరీతంగా రాళ్లు: రైలు స్టేషన్లపై దాడి, రైళ్ళ ఆటంకం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 21 :

రాజధానిలో అనేక ప్రాంతాలలో పాఠశాలల విద్యార్థులు నేడు విపరీతంగా రాళ్లు రువ్వి సంఘటనలతో, కొన్ని తెలంగాణా పల్లెలనుంచి విద్యార్థులు తరగతులకు హాజరు కావడం లేదని ఇక్కడికి చేరుతున్న సమాచారంతో తెలంగాణా ఉద్యమం మళ్ళీ పెరుగుతున్నసూచనలు కనిపిస్తున్నాయి.

అయిదవ రోజుగా నేడు బంటనగరాలలో రాళ్లు విసిరి, కొంత ఆస్తికి నష్టం కలుగచేశారు.

హైదరాబాద్‌జిల్లా చేవెళ్లతాలూకా శంకరపల్లి గ్రామంలో నేటినుంచి నిషేధాజ్ఞలు అమలు జరిపారు. నిన్న శంకరపల్లి విద్యార్థులు పూరేగింపు జరిపి, కొన్ని వాహనాలపైన రాళ్లు విసిరి, రైల్వే ఆస్తిని కొంత పాడు చేసినందువల్ల నేటినుంచి నిషేధాజ్ఞలు అమలు పరుస్తున్నామని జిల్లా సూపరింటెండెంట్ శ్రీ పి. భాస్కరరావు చెప్పారు. చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, ఇంకా కొన్ని చోట్ల గత మూడు, నాలుగు రోజులలో దాదాపు 25 మందిని నిర్బంధంలోకి తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు.

ఇక్కడికి చేరిన సమాచారం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యార్థులు నేడు కొన్ని పట్టణాలలో పూరేగింపులు జరిపి, అక్కడక్కడా రాళ్లు విసిరారు. షాద్‌నగర్‌లో ఒక ద్రాక్ష తోటపైన దాడి చేయగా తోట పాడయిపోయింది. రాజధానిలో బోలారం, అల్వార్, జేబ్, కింగ్స్‌వే, హైదర్ ఒస్మా, అబిడ్ రోడ్డు, తిలక్‌రోడ్డు మొదలైన ప్రాంతాలలో విద్యార్థులు నేడు బాగా రాళ్లు విసిరారు.

సికిందరాబాద్‌లో కొన్ని ప్రాంతాలలో బస్సు అద్దాలే కాకుండా వీధి విద్యుద్దీపాలు కూడా పగులగొట్టారు.

ఉమ్మడినగర్ రైల్వేస్టేషన్‌పైన రాళ్లు విసిరినప్పుడు కొన్ని అద్దాలు పగిలినవని

(మిగతా 5 వ పేజీలో)

అడ్వకేట్ జనరల్ ఢిల్లీ పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : తెలంగాణాలోని నాన్‌ముల్కీ ఉద్యోగులను బదలీ చేయడానికి సంబంధించి జనవరి 21 న తేదీన జారీచేసిన జి. వోను సుప్రీంకోర్టు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు జారీచేసింది. ఈ ఉత్తర్వును తొలగించాలని సుప్రీంకోర్టుకు దరఖాస్తు పెట్టడంలో శ్రీ సెతల్వాడ్‌కు సహాయపడే నిమిత్తం తాత్కాలిక అడ్వకేట్ జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి, అడ్వకేట్ శ్రీ రఘు విర్‌సుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఢిల్లీ పంపింది.

బీహార్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం: హరిసింగ్‌కు గవర్నర్ ఆహ్వానం

25వ తేదీలోగా మంత్రి లజపతిరాయ్ సమర్పణ: అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుని వెల్లడి

పాట్నా, ఫిబ్రవరి 21. రాష్ట్రానికి నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగా శాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ హరిహరప్రసాద్ సింగ్‌ను ఇవాళ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో కోరారు.

ఇందుకు హరిహరసింగ్ అంగీకరించినట్లు రాజభవన్ నుంచి వెలువడిన అధికార ప్రకటనలో తెలుపబడింది.

శ్రీ సింగ్ ఫిబ్రవరి 25న గాని లేదా ఈలోపుగా గాని తన మంత్రివర్గంలో ఉండేవారి జాబితా గవర్నర్‌కు సమర్పిస్తారు.

శ్రీ సింగ్ ఇవాళ ఉదయం గవర్నర్‌ను కలుసుకున్నారు. అరగంటసేపు మాట్లాడారు. మంత్రివర్గ నిర్మాణవిషయాలు పరిశీలించాల్సిందిగా కోరడానికే శ్రీ హరిసింగ్‌ను గవర్నర్ ఆహ్వానించారు.

గవర్నర్‌కు విూరేమిచెప్పారు అని శ్రీ హరిసింగ్‌ను అడుగగా "నేను మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయుగలనని చెప్పాను. అయితే కొనసాగండి అని గవర్నర్ అన్నారు" అని ఆయన జవాబుచెప్పారు.

ఈ విషయంపై మాట్లాడడానికి మరొక నూరు మళ్లీ రండి అని గవర్నర్ తనను కోరినట్లు కూడా శ్రీ సింగ్ చెప్పారు.

ఎస్. ఎస్. పి. నాయకుని విమర్శ

మంత్రివర్గాన్ని విస్తరణ చేయవలసిందిగా శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ హరిహరసింగ్‌ను అభ్యర్థించినందుకు బీహార్ శాసనసభా సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు కర్పూరీఠాకూర్ నిశితంగా విమర్శించారు. ఇదేదో ఉల్లంఘనగా చేసిన పనిలావుంది అని ఆయన అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి స్వతంత్రత లేదా పార్టీ అధినాయకుడు కలుపుకునిగాని, శాసన సభలో, ఈ క్షణంవరకు మెజారిటీ ఉన్నప్పుడు గవర్నర్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఆహ్వానించాలో వేరే వ్యాఖ్యానం చేయువలసినదేమీలేదు. పైగా కాంగ్రెస్ పార్టీ నాయకుడికి, మెజారిటీ సంపాదించుకోడానికి 5 రోజుల వ్యవధిగూడా గవర్నర్ ఇచ్చారు. ఇది పూర్తిగా అందని విషయం. గవర్నర్ ఈ చర్య రాజ్యాంగ మర్యాదను పార్లమెంటరీ సంప్రదాయాలను ఉల్లంఘించేదిగా ఉందని ఎస్. ఎస్. పి. నాయకుడు విమర్శించారు.

---:o:---

నాగాలాండ్‌లో సేమా ప్రభుత్వం

నేడే పదవీ స్వీకారం

కోహిమా, ఫిబ్రవరి 21: నాగాలాండ్‌లో హోకీషేసేమా ముఖ్యమంత్రిగా నూతన ప్రభుత్వం రేపు పదవీ స్వీకారం చేస్తుంది. ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రితో సహా 6గురు కాబినెట్ మంత్రులు, 5 గురు సహాయ మంత్రులు 5 గురు ఉపమంత్రులుఉంటారు.

16 గురు సభ్యులు గల మంత్రిమండలి జాబితాను ఇవాళ గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ ఆమోదించారు.

ముఖ్యమంత్రి పదవిని విరమిస్తున్న శ్రీ టి. ఎస్. అంగామిని ఈ నూతనమంత్రి వర్గంలో చేర్చుకున్నారు.

లోక్‌సభలో గందరగోళం

మధోక్ పర్యటనపై జనసంఘం, ముస్లింలీగ్ సభ్యుల మధ్య వాగ్వివాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: భారతీయ ముస్లింలను అవమానపరచే విధంగా శ్రీ బలరాజ్ మధోక్ జనసంఘం, చేసింట్లు వెలువడిన ఒక ప్రకటన నేడు లోక్‌సభలో జనసంఘానికీ, కమ్యూనిస్టు, ముస్లింలీగ్ సభ్యులకు మధ్య సంఘర్షణకు, అల్లరికి దారి తీసింది.

లోకసభ ప్రస్తుత సమావేశంలో మొదటి పారిగాజరిగిన ఈఅల్లరిఅరగంటసేపుకొనసాగింది.

శ్రీ సులేమాన్ సేఠ్‌పై శ్రీ బలరాజ్ మధోక్ చేసిన కొన్ని వ్యాఖ్యానాలను ఉపసంహరించాలని ఆగ్రహావేశభరితులైన కమ్యూనిస్టు, ముస్లింలీగ్ సభ్యులు కోరారు.

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం కార్యకలాపాలను గూర్చి సభవారు చర్చిస్తున్న తరుణంలో శ్రీసేఠ్, సదోక్ ప్రసంగం ప్రస్తావన తెచ్చారు.

ముస్లింల హింటా సంస్కృతిని అవమానించాని, "దేశద్రోహులైన ముస్లింలను, పిల్లలను, కుక్కలను పంపిస్తున్న"ట్లు శ్రీ మధోక్ అన్నట్లుగా వెలువడిన ఒక ప్రకటన ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?అని శ్రీ సయ్ద్ అడిగారు.

శ్రీ మధోక్ ఇందుకు నిరసన తెల్పుతూ తాను అలాంటి ప్రసంగం చేయలేదన్నారు. ఆ మీదట శ్రీ మధోక్, శ్రీసేఠ్ మధ్య ఉద్రేకపూరితమైన వాగ్వివాదం జరిగింది. శ్రీ సేఠ్‌పై చేసిన కొన్ని వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కమ్యూనిస్టు, ముస్లింలీగ్ సభ్యులు శ్రీ మధోక్‌ను కోరారు.

శ్రీ ఎల్. ఉమానాథ్ మాట్లాడుతూ, లోకసభ సభ్యుడుగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు శ్రీ సేఠ్‌కు ఉందనీ, అయితే పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధమైన పదాలను ప్రయోగించరాదని అన్నారు.

శ్రీ ఎన్. ఎస్. ద్వివేది ప్రసంగిస్తూ, శ్రీ శ్రీ సేఠ్ చెప్పినదానిని శ్రీ మధోక్ ఖండించారనీ, అయితే శ్రీసేఠ్‌పై ఆయన పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధమైన పదాలు ప్రయోగించారనీ చెప్పారు.

ఈ విషయమై జరిగిన వాగ్వివాదాలను పూర్తిగా రికార్డునుంచి తొలగించాలని శ్రీ శ్రీ ఎస్. జి. రంగా కోరారు.

ఆ మీదట సభాపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, తాము రికార్డులను పరిశీలించి పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధంగా ఉన్న వ్యాఖ్యలను తొలగించగలమని అన్నారు. అయితే శ్రీ మధోక్‌కు తన వాదాన్ని వివరించే అవకాశాన్ని ఆయన ఇవ్వాలి.

శ్రీసేఠ్ పార్లమెంటరీ సంప్రదాయానికి విరుద్ధమైన వ్యాఖ్యలేమీ చేయలేదని శ్రీ మధోక్ అన్నారు. అయితే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశానీ, రికార్డులో అవి కనిపిస్తాయనీ కమ్యూనిస్టు, ముస్లింలీగ్ సభ్యులు వాదించారు. కాగా దీనిని పరిశీలించి తాము ఒక నిర్ణయానికి రాగలమని సభాపతి తెలియజేశారు.

---:o:---

ఫిబ్రవరి 28 న కేంద్రం బడ్జెట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: 1969—70 సంవత్సరపు బడ్జెట్ అంచనాలను ప్రభుత్వం ఫిబ్రవరి 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు లోకసభలో ప్రవేశపెడ్తుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు లోకసభలో చెప్పారు.

హైదరాబాద్‌లో ట్రాక్టర్ ఫ్యాక్టరీ

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : హైదరాబాద్‌లో ట్రాక్టర్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి తూర్పు జర్మనీ, పంజాబ్ పారిశ్రామిక సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై చేవ్రాళ్లుకూడా జరిగాయని పరిశ్రమలశాఖ డైరెక్టర్ అబిడ్‌హుస్సేన్ నేడు చెప్పారు.

ఇందుకు సంబంధించిన పారిశ్రామికవేత్తల బృందం 19వ ముఖ్యమంత్రి కలుసుకొని ఈ ఒప్పందం విషయం ఎరుకపరచడం జరిగింది.

ఈ ట్రాక్టర్ ఫ్యాక్టరీలో ఆరంభంలో ఏటా 5వేల ట్రాక్టర్లు ఉత్పత్తి అవుతాయి.

ఇక్కడే మూడు చక్రాల స్కూటర్ బండ్లు నిర్మాణానికి ఒక ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే విషయమై సాంకేతిక స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. సాంకేతికమైన సహకారం ఇవ్వడానికి మద్రాసులోని ఒక సంస్థ తన సంసిద్ధతను వెల్లడించింది.

విస్తృతపద్ధతి పైపన్ను లవిధింపు

భారీ ఎత్తున రుణాల సేకరణ

ఆదాయాభివృద్ధికి కేంద్రం చర్యలు 68-69 ఆర్థికసమీక్ష వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనరుల ప్రాతిపదికను విస్తృతం చేయాలనీ, వనరులను మరింత సమర్థవంతంగా వసూలు చేయాలనీ, వ్యవస్థను హేతుబద్ధం చేయాలనీ, ప్రభుత్వ రంగంలోని సంస్థలను మరింత లాభదాయకం చేయాలనీ, ఇదివరలోకన్నా ఎక్కువగా సేకరించాలనీ 1968-69 ఆర్థిక సమీక్షలో సూచించారు.

ఈ సర్వేను నేడు ఉపప్రధాని శ్రీమొరార్జీ దేశాయ్ పార్లమెంటుకు సమర్పించారు 1969—70 సంవత్సర కేంద్ర బడ్జెట్‌ను సరిగా మరోవారంరోజులలో పార్లమెంటుకు సమర్పిస్తారు.

ఆర్థికరంగంలో హెచ్చు అభివృద్ధి రేటును సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక పరిస్థితిని మెరుగు చేయడానికి విస్తృత ప్రాతిపదికపై కృషిజరగాలనీ, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలోను, ఎగుమతులలోను ప్రస్తుతం అనుకూలంగా ఉన్నదాన్ని పటిష్టం చేసికోవాలనీ లూ సమీక్ష హెచ్చరించారు.

వర్తమాన సంవత్సరం ఆర్థిక రంగంలో కొంత స్థిరత్వంకలిగినట్లు లూ సర్వేలో పేర్కొన్నారు. 1967—68లో జాతీయాదాయం 8.9 శాతం పెరిగి, తర్వాతి రెండేళ్ళలోను తగ్గుదల ఏర్పడింది. కాని లూ ఏడాది జాతీయాదాయం మూడు శాతం మేరకు పెరుగుతుందని లూ సర్వేలో సూచించారు. అభివృద్ధి అవసరాలకు తగినట్లుగా పెట్టుబడి స్థాయి పెరగాలంటే జాతీయాదాయానికి, పొదుపుకు మధ్య నిష్పత్తి పెరగవలసి వుందని పేర్కొన్నారు.

విస్తృత ప్రాతిపదికపై అరగవలసిన కృషిని వివరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమర్థవంతంగా వనరులను వసూలుచేయాలనీ, పన్ను వ్యవస్థను హేతుబద్ధం చేయాలనీ, వనరుల ప్రాతిపదికను విస్తృతం చేయాలనీ, ప్రభుత్వరంగం సంస్థలను అధికలాభాలు పొందేటట్లు చేయవలసి యిదివరలోకన్నా ప్రజలనుంచి బహుమానాలు వసూలు చేయాలని లూ సూచించారు.

పన్నుల ఎగవేత పన్నులు, పన్నులను చెల్లించని పరిమాణం ఎక్కువ జాతీయ దాయం అభివృద్ధి దెబ్బతిన్నదని లూ సర్వేలో పేర్కొన్నారు.

(మిగతా 8 వ కాలంలో)

నేడే చూడండి !
ఏవియమ్ ప్రొడక్షన్స్
యోగనంద
దర్శకత్వం డి. యోగానంద్
నిర్మాత డి.వి. నరసరాజు (కవి)
AVM PRODUCTIONS

కావలెను

దినపత్రికలుఇంటి, ఇంటికి ఇచ్చుటకు పని వారలు కావలెను. జీతం నెలకు రు: 85/- ధరావత్తు రు: 300లు సెక్యూరిటితో విజయవాడలో నివసించువారుమాత్రమే నేరుగా సంప్రదించండి. నిమ్మగడ్డ వెంకటకృష్ణారావుపేపర్సు ఏజెంటు రోడ్డు—విజయవాడ—2.

విల్లు నోటీసు

విల్లు కేసు నెం. 1 of 1969

కృష్ణాజిల్లా గుడివాడ టవున్ గౌరిశంకరపురం వార్డు 10 కాపురస్తుడు లేటు విజయనగరం రాజగోపాలపార్థసారథినాయుడు కుమారుడు బాంధవ్యనాయుడు (M.B.,B.S.) డాక్టరుగా గుడివాడ పట్టణములో వైద్యవృత్తి చేయుచు తనతదనంతరం తన తాలూకు గుడివాడపట్టణం గౌరిశంకరపురం 10 వార్డులోని డోర నెం. 10/71&3. పెంకుటిల్లు అందులోని డాబా తన భార్యలు ఇద్దరు అయిన పెద్దభార్య (1) విజయనగరం ప్రభావతి (2) చిన్న భార్య విజయనగరం సత్యభామ (3) సదరు సత్యభామ కుమార్తెయున్న సదరు వళ్ళూరు దీనదయాళుభార్య ప్రేమలకు మూడు సమాన వాటాలుగా చెందులాగున ఒక విలునామా గుడివాడలో 3—11—68 తేది. వ్రాసి 10-1-1969 తేది గుడివాడలో తన స్వగృహమునందు నమోదుచేయబడినది తెల్పుతూ సదరు విజయనగరం బాలకృష్ణనాయుడు ప్రథమ భార్య అయిన ప్రభావతి ఈ ఆఫీసులో సదరు విలునామా రిజిస్టరీ నిమిత్తమై 14—2—69 తాలుచేసినది. సదరు విలునామా ఉత్పత్తిని గురించి యీ ఆఫీసులో ఇండియన్ రిజిస్ట్రేషన్ ఆక్టు 41 (2) సెక్షను ప్రకారం ఈ నోటీసు ప్రచురణ అయిన తేది 30 దినములు అనంతరం ఎవరైన జరుపబడును. ఆక్షేపణలున్నవారు 15 దినములకు పూర్వమే తమ ఆక్షేపణలు తెలుపుతూ తమ సాక్షులను సమములు చేయించుకోవలయునదనియు లుండుమూలాను తెలపడమైనది.

పి. నారాయణస్వామి
గ్రేడ్1సబ్‌రిజిస్ట్రార్, గుడివాడ, 17-2-69

మి షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షాచాచా రోడ్, బొంబాయి-1.

మద్రాసు/నాగపట్నం/పినాంగ్/సింగపూరు

M.S. స్టేట్ ఆఫ్ మద్రాస్

పై నౌక మద్రాస్‌నుండి 23—2—69 తేది నాగపట్నం నుండి 24—2—69 తేది బయలుదేరి పరాసరి పినాంగ్, సింగపూరులకు వెళ్ళును.

కాకలో యెక్కు యేర్పాట్లు:—

మద్రాస్ ప్రయాణికులు నార్మల్‌గా 23—2—69 తేది ఉ॥ 9 గంటలకు నౌక యెక్కెదరు.

బంకు డెక్ ప్రయాణికులు ఉ॥ 9 గం॥ నుండి నౌక యెక్కుదురు.

సెలూన్ ప్రయాణికులు ఉ॥ 10—30 మరియు 11—30 గంటల మధ్య నౌకలో ఎక్కెదురు.

ఆదివం మ॥ 12 గం॥లకు పైన వైద్య పరీక్షకు హాజరగు ప్రయాణీకులు, నౌకలో ఎక్కు లాంఛనములకు ఆలస్యముగా వచ్చిన వారగుదురు. కాన ఈ ప్రయాణమునకు అనుమతి పొందకపోవచ్చును.

పై నౌక మద్రాసునుండి 23-2-69 తేది సా॥ 3 గంటలకు బయలుదేరును.

ఏజెంట్లు:

జి.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కో, 41 లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

టెలి: 25756 తంతి: 'SHIPINDIA' (5 Lines)

సంకలకాలై, నాగపట్నము:

టెలి: 272 తంతి: SHIPINDIA

ప్రాంతీయ అసమానతల తొలగింపునకు శీఘ్ర కృషి

పార్లమెంటు ఉభయ సభలలోను వివిధ పక్షాల సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ప్రాంతీయ అసమానతలను శీఘ్రంగా తొలగించడానికి కృషి చేయాలని, రాష్ట్రాల మధ్య వివాదాలను సత్వరంగా పరిష్కరించాలని నేడు పార్లమెంటు ఉభయసభలలోను రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ జరిగినందున్నంలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

నదిజలాల వివాదాల పరిష్కారంలో జాప్యం జరిగితే దానివల్ల కలిగే చెడు ఫలితాలు వ్యవసాయరంగంమీద పడగలవని శ్రీ ఎన్.జి. రంగా చెప్పారు.

చిన్న ఉభయ సభలలోను నేడుకూడా కొనసాగుతుంది.

ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికలలో ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో వోట్ల సంపాదనకోసం కాంగ్రెసుపార్టీ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగపరచిందని, దేశంలో ప్రజాస్వామ్యం గొంతు నులుపుతుంటే భారతప్రజలుకూడా పాకిస్తాన్ ప్రజల మార్గం చేపడతారని నిన్న రాజ్యసభలో ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ రాజనారాయణ్ చెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై చర్చల్లో శ్రీ రాజనారాయణ్ మాట్లాడుతూ మధ్యంతర ఎన్నికలలో వోట్ల సంపాదనకోసం ప్రధానమంత్రి మొదలుకుని ప్రతి కేంద్రప్రభుత్వ నాయకులు తమ అధికారాలను, హోదాలను దుర్వినియోగపరచారని నిశితంగా విమర్శించారు.

ప్రజాస్వామ్య హక్కుల సాధనకోసం పాకిస్తాన్ ప్రజలు కొనసాగిస్తున్న ఉద్యమాన్ని గురించి రాష్ట్రపతి తమ ప్రసంగంలో పేర్కొనకపోవటం చారకరమని అన్నారు.

హిందూ, ముస్లిం సామరస్యం సాధించాల్సిన సమస్యను పరిష్కరించాలంటే భారత్, పాకిస్తాన్‌లను కలిపి ఒకే సమాఖ్యగా రూపొందించడం ఒక్కటే మార్గమని, ఈ చర్య తీసుకొనడానికి ఇదే తగిన సమయమని ఆయన పేర్కొన్నారు.

హరిజనుల సంక్షేమంపట్ల ఇతోధిక శ్రద్ధ అవసరమని శ్రీ మహేర్‌దాస్ (కాంగ్రెసు) చెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగంలో సోషలిజం ప్రస్తావించబడకపోవడం నిరాకరణమని శ్రీ శ్రీమోహన్‌ధారియా (కాంగ్రెసు), శ్రీముల్కా గోవిందరెడ్డి (పి.ఎస్.పి.) తీవ్రమైన అసంతృప్తి ప్రకటించారు.

నిరుద్యోగ సమస్య ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పుగా పరిణమించినదని శ్రీ మోహన్‌ధారియా హెచ్చరించారు.

రాష్ట్రపతి తన ప్రసంగంలో యువకులలో అశాంతి, హరిజనులపైన, ముస్లింలపైన జరుగుతున్న అత్యాచారాలను ప్రస్తావించకపోవడం విచారకరమని శ్రీ ధారియా అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగం చొప్పదంటుగా ఉన్నదని సమాజంలో వివిధ వర్గాల ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసాలను తొలగించడానికి ప్రభుత్వం రీసుపడుతున్న చర్యలేవో రాష్ట్రపతి పేర్కొనలేదని శ్రీ ముల్కా గోవిందరెడ్డి విమర్శించారు.

శ్రీ హెచ్. శామ్యేల్ (కాంగ్రెస్) మాట్లాడుతూ తెలంగాణా రక్షణలు ఒప్పందానికి మించి నెరవేర్చబడినవని, రాయలసీమలో ప్రాంతం పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నదని అన్నారు.

మత విద్వేషం, ఉద్రిక్తత పెచ్చరిల్లినదని, దేశంలో అల్పసంఖ్యాక వర్గాలకు భద్రత లేకుండా పోయిందని, ఢిల్లీలో కొన్ని మసీదులు దగ్ధపరచబడినవని ముస్లింలీగ్ సభ్యుడు శ్రీ కె.ఎ. ఖాదామొయిదీన్ పేర్కొన్నారు.

వ్యవసాయరంగానికి విశేష ప్రాధాన్యమివ్వాలని శ్రీ వై.ఎ. రెడ్డి (కాంగ్రెసు) కోరారు. ఆర్.ఎస్.ఎస్. వంటి సంస్థపై నిషేధించాలని సిట్టిగా చెప్పారు.

కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య తలెత్తిన వివాదాల పరిష్కారానికి అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని శ్రీ విల్లాలన్ (డి.ఎం.కె.) సూచించారు.

నదీజలాల పంపిణీపై ఇరిగేషన్ కమిషన్‌ను నియమించాలని శ్రీ గులాబ్‌సింగ్ (కాంగ్రెసు) సూచించారు.

లోకసభలో జరిగిన చర్చలో శ్రీ ఎన్.జి. రంగా (స్వతంత్ర) మాట్లాడుతూ, శివసేన, నక్సలైట్ల కార్యకలాపాలను అణచివేయడంలో ప్రభుత్వం విఫలమైందని, దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ లేదా పదవికి రాజీనామా చేయాలని అన్నారు.

కృష్ణా—గోదావరి నదిజలాల వివాదంపై ప్రధానమంత్రి ఇంతవరకూ ఎలాంటి నిర్ణయం చేయకపోవడం పొరపాటని ఆయన అన్నారు.

శ్రీ ఎస్.పి.సి. నాయుడు (కాంగ్రెసు) మాట్లాడుతూ, లవిశ్వాస తీర్మానం సందర్భంగా మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలను ప్రస్తావించి, తెలంగాణాలో ఆందోళన తలయెత్తడానికి ఆ ప్రాంతంలో అభివృద్ధి పథకాలకు కేంద్రప్రభుత్వంనుంచి తగిన ఆర్థిక సహాయం లభించకపోవటం ప్రధాన కారణమని ఈ దృష్టిలో చూచినప్పుడు ప్రణాళికా సంఘాన్ని కేంద్ర పరిశ్రమల మంత్రిత్వ శాఖను ఎనగ విమర్శించవలసి ఉంటుందని చెప్పారు.

శ్రీ జి.ఎస్. రెడ్డి (కాంగ్రెసు) తెలంగాణా ఉద్యమాన్ని శివసేన కార్యకలాపాలతో పోల్చడం పొరపాటనీ, తెలంగాణా ప్రాంతీయ రక్షణల అమలులో రాష్ట్రప్రభుత్వం జాప్యం చేస్తున్నదని, చివరకు తెలంగాణా ప్రజల కోర్కెలను ప్రభుత్వం గుర్తించి సందుకు తాను సంతోషిస్తున్నానని అన్నారు.

సీనియర్ కాంగ్రెసుసభ్యుడు సేట్ గోవిందదాస్ మాట్లాడుతూ దేశంలో రాజకీయ సుస్థిరత నెలకొనేందుకు కేంద్రంలో అశక్త ప్రభుత్వం ఏర్పడాలని సూచించారు.

నీటిపారుదల పథకాల అభివృద్ధిని వరేగించేందుకు అఖిలభారత ఇరిగేషన్ కమిషన్‌ను ఏర్పాటుచేయాలని శ్రీమతి సుశీలారోహాట (కాంగ్రెసు) సూచించారు.

గత ఏడాది సెప్టెంబరు సమ్మెలో ఉద్యోగాలనుంచి తొలగించినవారందరినీ తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని శ్రీ ఎన్.ఎం. జెనర్జీ (మితవాద కమ్యూనిస్టు) కోరారు.

యు.పి లో కాంగ్రెస్ మంత్రివర్గం

ఫిబ్రవరి 27లోగా ఏర్పాటు

గుప్తా ప్రకటన

లఖ్నో, ఫిబ్రవరి 21— ఈనెల 27 వ తేదీనాటికి ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలదని శ్రీ సి. బి. గుప్తా నిన్న ఇక్కడ తెలియజేశారు.

కొత్త శాసనసభలో కాంగ్రెస్‌పార్టీ మెజారిటీ గురించి అందోళన చెందవలసిన అవసరం లేదని తమకు విస్పష్టమైన మెజారిటీ వున్నదని ఆయన అన్నారు.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరినట్లయితే, అదివరకుమంది సభ్యులు వుండే మంత్రివర్గం ఏర్పాటుకే తాము సుముఖులమని ఆయన చెప్పారు.

శ్రీ సి. బి. గుప్తా, యు. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీలు నిన్న మధ్యాహ్నం గవర్నర్ అప్పోనాన్ని పురస్కరించుకొని ఆయనను కలుసుకొన్నారు. కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటు గురించి వారు ఆయనతో అరగంటసేపు చర్చలు జరిపారు.

నాగభూమి మంత్రివర్గం

శనివారం నాడు

ప్రమాణ స్వీకారం

కోహిమా, ఫిబ్రవరి 21— నాగభూమి మంత్రివర్గం శనివారంనాడు ప్రమాణ స్వీకారం చేస్తుందని నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రిగా ఎన్నికయిన శ్రీ హోకిష్ సేమా నిన్నరాత్రి గవర్నర్ శ్రీ బి.కె.నెహ్రూను కలుసుకొన్న అనంతరం ఈ ప్రకటన వెలువడింది.

నాథ్‌పాయ్ రాజ్యాంగ సవరణ బిల్లు

బలపరచడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత్వం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లుని బలపరచడానికి అనుకూలంగా, నిన్నక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరినట్లు తెలిసింది.

ప్రాథమిక హక్కుల సవరణ విషయంలో పార్లమెంటుకుగల అధికారాలు అవిచ్ఛిన్నమనీ, అందుచేత ఈ సవరణకు మెజారిటీ శాసన సభల ఆమోదాన్ని పొందాలన్న పరిశీలక సంఘం సూచనను విరమింపజేయాలని అభిప్రాయపడడం జరిగింది.

అయితే ఈ విషయంలో ప్రభుత్వం తన తుది నిర్ణయాన్ని నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశం జరిగిన తర్వాతనే తీసుకోగలదు.

శ్రీ నాథ్‌పాయ్ బిల్లు నేడు తిరిగి లోకసభలో చర్చకు వస్తుంది. పార్లమెంటు గత సమావేశంలో దీనిపై అసంపూర్తిగా చర్చ జరిగింది. న్యాయశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ నిన్న మంత్రివర్గ సమావేశంలో బిల్లుపై తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

—— o ——

తుంగభద్ర ఎగువ కాల్వ పథకం

2వ దశకు 53 లక్షల రూపాయల అప్పు మంజూరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 కేంద్రప్రభుత్వ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్‌కు తుంగభద్ర ఎగువకాల్వ పథకం రెండవదశలోగాను 1968—69 సం.లో వినియోగార్థం 53 లక్షల రూపాయల అప్పు మంజూరు చేసింది. ఈ మొత్తంలో యింతవరకు యీ ప్రాజెక్టుకు కేంద్రం యిచ్చిన ఋణం 1.54 కోట్ల రూపాయలవుతుంది.

బందరు జాతీయ కళాశాల పార్లమెంటు ప్రతినిధ్యం

మచిలీపట్నం, ఫిబ్రవరి 21 : జిల్లా విద్యార్థి కాంగ్రెస్ నాయకులు శ్రీ మలిపెద్ది వెంకటేశ్వరరావు ఇలా వ్రాస్తున్నారు : 12—2—69 న తేదీ హైదరాబాదులో ముఖ్యమంత్రిగారితో చర్చాసంతరము సమ్మె విరమించుమని కోరినవారిలో నేనొకడుగా సంతకము చేసియున్నాను. అచట నేను ఆంధ్ర జాతీయ బోధనా కళాశాల విద్యార్థిగా నా వ్యక్తిగత అభిప్రాయమును తెలిపియున్నాను. 13 వ తేదీ దినపత్రికలో నేను ఆంధ్ర జాతీయ కళాశాల ప్రతినిధి అని పడియున్నది. నేను ఆంధ్ర జాతీయ కళాశాల ప్రతినిధ్యముగాని, బోధనా కళాశాల ప్రతినిధ్యముగాని వహించి యుండలేదు. నేను ఆ కళాశాలల ఎగ్జిక్యూటివ్‌లో సభ్యుడనే కాను. ఆ కళాశాలల ప్రతినిధ్యము నేనెవరూ వహించలేదు.

సమ్మె విరమణ

భావన్నారాయణ కళాశాల విద్యార్థి సంఘాధ్యక్షుని ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 21: భావనారాయణ కళాశాల విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ సాంబశివరావు ఇలా ప్రకటిస్తున్నారు : ఫిబ్రవరి19వతేదీన విజయవాడలో హాజరుమంత రాయ (గంధాలయంలో జరిగినబహిరంగ సమావేశానికి హాజరయినాము. కాని ఆ సమావేశములో విద్యార్థి నాయకులకు, రాజకీయ నాయకులు సలహాలు ఈయక పోగా, వారివారి సొంత అభిప్రాయాలు, పార్టీ ఉద్దేశాలు పేర్కొనటంలో కొంత మంది అసభ్యంగా మాట్లాడటం జరిగింది. తత్ఫలితంగా సభ్యులలో అలజడి రేగి సమావేశము భగ్నమైంది.

తరువాత ఆ రోజు రాత్రి ఎనిమిది గంటలకు రహస్య సమావేశము పటమటలపోర్టుపై భవన్‌లో ఏర్పాటు చేయబడ్డది. ఆ సమావేశానికి నిజమయిన విద్యార్థి నాయక ప్రతినిధులకు ప్రవేశము కలుగ నీయలేదు. దానితో పాలకళాశాల ప్రతినిధులు తిరిగి వెళ్లిపోవటము జరిగింది. ఇంతేకాక ఆ సమావేశానికి హాజరయిన ప్రతినిధులలో ఎక్కువ మంది ఆయా కళాశాలల విద్యార్థులచే ఎన్నుకొనబడిన నాయక ప్రతినిధులు కారు. అందుచేత ఆ రహస్య సమావేశము చేసిన నిర్ణయాలకు నేను కాని, నాతోపాటు సమావేశములో పాల్గొనక తిరిగి వచ్చిన స్కూలుకళాశాల విద్యార్థి నాయక ప్రతినిధులు కాని బాధ్యులు కారు. ఆ నిర్ణయాలు మేము అమలు జరుప దలచుకోలేదు.

పైన పేర్కొనిన వివరములు దృష్ట్యా, పబ్లికు పరీక్షలు దగ్గరకు వస్తున్న కారణాన, విద్యార్థులోక శ్రేయస్సు దృష్ట్యా నేను తీసుకొనిన నిర్ణయము సమంజసమని నా ఉద్దేశము. అదే విధంగా మిగతా కళాశాలల విద్యార్థులు, నాయకులు సమ్మె విరమించి తరగతులకు హాజరు కమ్మని కోరుతున్నాను.

గుంటూరులో సమ్మె పరిస్థితి

గుంటూరు, ఫిబ్రవరి 21 . గుంటూరులో నిన్న అన్ని కళాశాలలు మామూలుగా పని చేస్తున్నాయి. పాలిటెక్నిక్ కాలేజి విద్యార్థులు మాత్రం తరగతులకు హాజరు కాలేదు. (స్వ. వి)

శ్రీ కాకుళంలో ఉగ్రవాదులు అరెస్టు

విజయనగరం, ఫిబ్రవరి 21 : శ్రీకాకుళంలోని విశాఖాంధ్ర ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ దిగువర్తి విశ్వనాథం, ఆయన భార్య శ్రీమతి కమలమ్మలను నిన్న ప్రొద్దుటే పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ ఉగ్రవాద కమ్యూనిస్టులని పేర్కొనబడింది.

శ్రీకాకుళంలోని పెద్ద ప్రాంతంలో ఇటీవల జరిగిన దాడులు, గ్రామాలలో పార్టీని ఉగ్రవాద కమ్యూనిస్టులు ఈ ట్యుటోరియల్ కాలేజీకి ప్రిన్సిపాల్ దంపతులను కలుసుకుని మంతనాలు జరిపారని, ఇలాంటి యాత్రలు బయలుదేరినిగాను ప్రిన్సిపాల్ ఇళ్లలో ఎయారుచేసి ఇద్దర్నారని పోలీసులకు సమాచారం అందగా, పోలీసులు వెళ్ళి ప్రిన్సిపాల్ దంపతులను మెజిస్ట్రేటు చేయడం జరిగింది.

ఈ ట్యుటోరియల్ కాలేజిపై పోలీసులు దాడిచేసిన సందర్భంలో వారికి కమ్యూనిస్టు సాహిత్యంగల గ్రంథాలు దొరికాయి.

ఉగ్రవాదులు బాంబులు, దాడులు జరుపకుండా నిరోధించేందుకు ముందుజాగ్రత్తల నిమిత్తం చర్యలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా నెల్లూరు వీరిద్దరిని అరెస్టు చేశారు.

ఇండివరకు ఇలాంటివారని 200 మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో డాక్టర్ వి. శివరావరెడ్డి (ఒంగోలుకు చెందిన మెడికల్ ప్రాక్టీషనర్), శ్రీ ఎస్. బాబూరావు (వాడాడ జిల్లాపరిషత్ హైస్కూలు హెడ్ మాస్టరు), ఆయనభార్య శాంతి, చిన్నిపల్లి పెద్ద తల్లి (విజయనగరంలో మెడికల్ ప్రాక్టీషనర్), శ్రీగొల్ల నారాయణరావు (ఎలమంచిలి తాలూకా సత్యవరం సర్పంచ్)లు వున్నారు.

అరెస్టు చేసిన ఇక్కడ్కుమంది ఉగ్రవాదులను, విజయనగరం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. వి. శ్రీరామ్‌కుమార్, అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. మూర్తి దర్యాప్తుచేసి సమాచారం సేకరించిన మీదట పైన తెలిపిన వ్యక్తులను అరెస్టు చేశారు.

ఈ అరెస్టులవల్ల ఉగ్రవాదులకార్యకలాపాలకు సంబంధించిన సమాచారం చాలవరకు తెలియగలదని భావిస్తున్నారు. (స్వ. వి)

—— o ——

69-70 బడ్జెట్ పూర్వసర్వే:

పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: 1969—70 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పూర్వపు సర్వేను ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు పార్లమెంటుకు సమర్పిస్తారు.

దేవభక్తి ద్వారా దేశ అభివృద్ధి

ముఖ్యమంత్రి హితబోధ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : దేశం రాజకీయంగా ఎంతో అభివృద్ధి యాన్ని సాధించినా, ప్రజలలో పెరిగిన, దైవభక్తి శ్రద్ధాసక్తులు లేకపోతే పోయినట్లయితే దేశము ఎన్నటికీ ముందుకు పోలేదు. వేదములు, శాస్త్రములు, వేద పండితులు, శాస్త్రపండితులు ఉద్ధరింపబడాలి. దేశంలో ఆధ్యాత్మికవైపునకు పంటి ప్రభావము, ధర్మ లక్షణాన్ని, న్యాయాన్యాయ వివేచన బాగా పెరగాలి అని సుబ్బమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం రామాలయంలో జరిగిన ప్రత్యేక సమాప్తి పండిత సత్కారము సందర్భముగా మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ దివాకర్ల వెంకట సుబ్బారావు క్రతువు చేసి సమర్పించారు. శ్రీరామస్వామి ఘనపాఠి, శ్రీ దివాకర్ల వెంకటావధాని, శ్రీ కప్పగంతుల లక్ష్మీనరసింహశాస్త్రి, శ్రీ కేశవసంతల నరసింహశాస్త్రి, శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి, శ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణశాస్త్రి, ప్రభృతి వేద శాస్త్ర పండితులకు సత్కారములు జరిగినవి. 23 రోజులు జరిగిన ఈ కార్యక్రమం నిర్వాహకులు రోజుకొక దేవస్థానములు, ప్రభుత్వం, ఉదార హృదయులకు ఉత్సవ సంఘం పక్షమున ధన్యవాదములు తెలుపబడినవి.

- - - :o: - - -

50 జెటార్ ట్రాక్టర్లు

రైతులకు అద్దెకు ఇవ్వడానికి సేకరణ

హైదరాబాదు, ఫిబ్రవరి 21 : రైతులకు అద్దెకు ఇవ్వడం కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరిశ్రమల సంస్థ 50 జెటార్ ట్రాక్టర్లను సంపాదించింది. వీటికి తోడుగా నాగిళ్ళు, దమ్ము చక్రాలు మొదలైనవికూడా సేకరించారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఈ యంత్రాలను అద్దెకు ఇచ్చే ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పోచంపాడు, తుంగభద్ర మధ్య పెన్నా, కడెం, రాజోలిబండ ప్రాజెక్టు ప్రాంతాలలో కూడా ఇలాంటి కేంద్రాలను ఏర్పాటుచేస్తారు.

జిల్లా పరిషత్తు కార్యాలయం

విశాఖపట్టణం

వేలం నోటీసు

విశాఖపట్నం జిల్లాపరిషత్తు స్వంతము మరియు యాజమాన్యములో నున్న ఈ దిగువ నుదహరించిన అయిటములు 1, 2, 3 అద్దెకు పుచ్చుకొనే పాట్కు మరియు 4 వ అయిటమును హార్కిట్టులో ఆశీర్వ్ జనులు చేసుకొనేపాట్కు సమయమై లైసెన్సు మరియు 5 వ అయిటము భూమి కౌలుకు యిచ్చేపాట్లు ఈ దిగువ నుదహరించిన స్థలములందు ఆ టూ లేటింలో జిల్లాపరిషత్తు అధ్యక్షుల వారిచ్చిన అధికారము పొందినవారివల్లగాని బహిరంగముగా వేలం వేయబడును. వేలము వివరములు విశాఖపట్నం జిల్లాపరిషత్తు కార్యదర్శి, మహారాణిపేటక వ్రాసిగాని, జిల్లాపరిషత్తు ఆఫీసులోగాని తెలుసుకొనవచ్చును.

వివరములు	బహిరంగవేలము తేదీ	వేలమువేయు స్థలము
యాజమాన్యము 1) యులమంచిలి లోకల్ ఫండు సత్రము లాలుకు 10గదులును 1—4—69నుండి 31—3—70. ఒక్కొక్కటి చొ.న. లీజుకు యిచ్చుటకు	6—3—69 ఉదయం 11 గంటలకు.	యులమంచిలి సత్రములో అలమంచిలి.
యాజమాన్యము 2) విశాఖపట్నం మెయిన్ రోడ్డులోని జిల్లాపరిషత్తు సరస్వతీ దాదుమ్మగారి సత్రములోని 3 కొట్లు 1—4—69 నుండి 31—3—72	16—3—69 మధ్యాహ్నం 2 గంటలకు.	విశాఖపట్నం మెయిన్‌రోడ్డులోని జిల్లాపరిషత్తు సరస్వతీ దాదుమ్మగారి సత్రము.
స్వంతము 3) కొత్తవలస పట్టికు మార్కెట్ గోదాములు 1969—70 సంవత్సరమునకు.	9—3—69 మధ్యాహ్నం 2 గంటలకు.	కొత్తవలస జిల్లా పరిషత్తు హైస్కూలు నందు.
స్వంతము 4) కొత్తవలస మార్కెట్టులో 1969—70సం. లో ఆశీలు వసూలు చేసుకొనే పాట్కు ఒక సంవత్సరమునకు	9—3—69 ఉదయం 11 గంటలకు.	కొత్తవలస జిల్లా పరిషత్తు హైస్కూలు నందు.
యాజమాన్యము 5) యులమంచిలి తాలూకా లింగరాజు పాలెం గ్రామంలో యున్న పట్టం సర్వే నెం. 238 యి 9—20 సెంట్లు. తేది 1—4—69నుండి 31—3—'75 వరకు కౌలుకు పుచ్చుకొనే పాట్కు.	17—3—69 ఉదయం 10 గంటలకు.	పంచాయితీ సమితి ఆఫీసు, యులమంచిలి.

(సం. పి. వి సుబ్బయ్య)
కార్యదర్శి,
జిల్లాపరిషత్, విశాఖపట్నం.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 8

Applications are invited for undermentioned posts. Age as on 1.1.69 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64, repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 24th March, 1969 (7th April, 1969 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

One post at S. No. 15 and posts at S. Nos. 8, 10 and 14 permanent. Posts at S. Nos. 1, 11, 12 and 16 temporary but likely to be made permanent. Post at S. No. 9 temporary but likely to continue on long term basis. Posts at S. Nos. 3, 4, 5, 6 and 7 temporary but likely to continue indefinitely. Posts at S. No. 13 temporary but likely to continue. One post at S. No. 15 and posts at S. Nos. 2 and 17 temporary.

Two posts at S. No. 6 and two posts at S. No. 13 reserved for Scheduled Castes candidates. One post at S. No. 13 reserved for Scheduled Tribes candidate. Post at S. No. 11 reserved for Emergency Commissioned Officers/Short Service Commissioned Officers who were commissioned in the Armed Forces after 1.11.1962. Posts at S. No. 7 reserved for Graduate Engineers who were commissioned in the Armed Forces on a temporary basis during the emergency and are later released failing which one post each out of the four posts (Mechanical) reserved for Scheduled Castes and Scheduled Tribes candidates. If suitable candidates from reserved categories are not available, all the above posts are to be treated as unreserved.

PART 'A'

1. One Principal, Goa College of Pharmacy, Government of Goa, Daman & Diu. Pay Rs. 1600—100—1800. Age preferably below 50 years. Qualifications essential (i) Second class Master's degree in Pharmacy/ Pharmacology / Pharmacognosy/ Pharmaceutical Chemistry of a recognised university or equivalent. (ii) About twelve years' teaching and research experience in any branch of Pharmaceutical Sciences or Technology including administrative experience in a pharmaceutical manufacturing firm/institution.

2. One Executive Engineer (Electrical), Farakka Barrage Project, Ministry of Irrigation & Power. Pay Rs. 700—40—1100—50/2—1250 plus project and other allowances as admissible under the rules. Age 40 years and below. Qualifications essential (i) Degree in Electrical Engineering of a recognised university or equivalent. (ii) At least five years' experience of electrical engineering works in a major river valley project or any big engineering undertaking.

3. Three Lecturers in Electrical Engineering, Boys' Polytechnic, Delhi Administration. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Electrical Engineering of a recognised university or equivalent. (ii) About one year's professional or teaching experience.

4. One Research Officer (Mechanical Engineering), Central Water & Power Research Station, Poona, Ministry of Irrigation & Power. Pay Rs. 400—40—800—50—950. Age 35 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised university or equivalent.

5. One Film Library Officer, National Film Archives of India, Poona, Ministry of Information & Broadcasting. Pay Rs. 400—25—500—30—590—EB—30—800. Age 40 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) Experience in critical analysis and review of films. (iii) Sound knowledge of Indian and international films.

6. Five Sub-editors, Ministry of Law (Legislative Department). Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Degree in Law of a recognised university or equivalent. (ii) Must have: (a) Practised in a High Court in India for a continuous period of not less than three years. Or (b) Held a post in the law department of a State Government on the Legislative side for a period of not less than three years. Or (c) Been a translator in

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్

సీల్డ్ టెండరు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన వాటికి సీల్డులు చేయుటకై అసిస్టెంట్ పర్చేస్ ఆఫీసర్ (జనరల్), ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారికి చేరునట్లు సీల్డ్ టెండర్లు పంపరాదగుచున్నవి.

వరుస నెం.	వివరములు		యూనిట్	సుమారు పరిమాణం	మాగింపు తేది
1.	క్లీనింగ్ క్లాత్	—	కే. జి.	12,000	17—3—69
2.	హెయిరింగ్ మిషను	—	నెంబర్లు	ఒకటి	18—3—69
3.	టెయిలర్స్	—	—	—	20—3—69

పూర్తి వివరములు గల భారీ టెండరు ఫారములు పెట్టె ఒకటికి రూ. 5 వంతున నగదుగా లేక మనియార్డరుగా చెల్లించి అసిస్టెంట్ పర్చేస్ ఆఫీసరు (జనరల్) వారి నుండి పొందవచ్చును. ఒక్కొక్క అయిటమునకు వేరువేరుగా ఫారములు పొందవలెను. టెండర్లు రూ. 1000/— డిపాజిట్టుగా చెల్లించవలెను. ఈ డబ్బు తిరుగు జమ యివ్వబడును. ఈ డిపాజిట్టు మొత్తమును చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారికి చెందునట్లు డిమాండ్ డ్రాఫ్టు రూపములో పంపవలెను. ఈ డ్రాఫ్టును టెండరుతో జతపర్చరాదు. లేకున్న టెండరు నిరర్థకం బడును. కడపటి కాయితాలో తెలుపబడిన తేదీలో టెండర్లు అందుకొనుటకు. ఆఖరు వేళ మ 2—30 గంటలు. టెండర్లు తెరుచు వేళ సా. 3 గంటలు.

ముషీరాబాదు,
హైదరాబాదు—20 (ఎ. పి) జనరల్ మేనేజరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఆపరేషన్ సర్కిల్, అనంతపూరు.

ఈ క్రింద తెలిపిన సబ్ స్టేషనులందు కంట్రోల్ రూమ్సు నిర్మించు పనులకై సీల్డ్ టెండర్లు యీ క్రింది సంతకముదారునిచే 28-2-1969 తేదీ మ. 3 గంటల వరకు గాని లేక అంతకు ముందుగా గాని అందుకొనబడి, అదే దినము సా. 3-30 గంటలకు ఆ సమయములో హాజరై యున్న టెండర్లు లేక వారి అధికారం పొందిన ప్రతినిధుల యెదుట తెరువబడును. టెండరు కవరుమీద "..... తేదీనాడు దాఖలు కావలసిన టెండరు స్పెసిఫికేషన్ నెం..... ; ధరావతు క్రింద చెల్లించవలసిన రూపాయలకు డిమాండ్ డ్రాఫ్ట్ నెం. ..... జతపరుచబడినది. చెల్లింపు నిబంధనలు అంగీకరించబడ్డవి." అని వ్రాయవలెను.

వరుస నెం.	సబ్ స్టేషన్ పేరు		పని మీద మొత్తము విలువ
1.	నర్సాల సబ్ స్టేషన్	—	రూ. 12,000
2.	జమ్మలబండ సబ్ స్టేషన్	—	రూ. 12,000
3.	కళ్యాణదుర్గ సబ్ స్టేషన్	—	రూ. 12,000
4.	పీబులాపురం సబ్ స్టేషన్	—	రూ. 12,000
5.	ఎర్రగొండపాలెం సబ్ స్టేషన్	—	రూ. 12,000
6.	పత్తికొండ సబ్ స్టేషన్	—	రూ. 12,000

టెండరు స్పెసిఫికేషనుల కాపీలు కావలసినవారు ఒక్కొక్క స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద రూ5-15 వంతున లెక్కముగా లేక క్రాస్‌డిమాండ్ డ్రాఫ్టు (క్రాసుపై అకౌంటు పేయీ అండర్సుమెంటు లేకుండ) లేక మనియార్డరుగా చీఫ్ అకౌంటెంటు/ఆపరేషన్స్/ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు, అనంతపూరు వారికి చెల్లించబడునట్లు పంపి, నమూనా ఫారములను ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆపరేషన్, ఎ. పి. స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు, అనంతపూరువారినుండి 27-2-69 వరకు ఆఫీసు పనివేళ యేదినము లోపలనుగా ఉ॥ 11 నుండి సా॥ 4 గంటలవరకు పొందవచ్చును. చెక్కులు, పోస్టల్‌ఆర్డర్లు అంగీకరించబడవు. టెండరు స్పెసిఫికేషనుకై చేసిన చెల్లింపులు యే స్థితిలో కూడా తిరుగు జమ యివ్వబడదు.

ఒక్కొక్క పనికి వేరు వేరుగా స్పెసిఫికేషనులు పొందవలెను.

స్థలము: అనంతపూరు
తంతి : 'RAYALENGER'
ఫోన్ : 319

(సం) జె. కృష్ణాచార్,
సూపరింటెండింగ్ యింజనీరు, ఆపరేషన్, అనంతపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

రహదార్లు, భవనముల శాఖ — నెల్లూరు డివిజను

చిట్ టెండరు నోటీసు

ఇంబరు 19/69 — H. D. తేది 4—2—69

సీలుచేసిన లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతి టెండరు 'సి' క్లాసు కాంట్రాక్టర్లు (క్రొత్త G.O (క్రకారముగా రిజిస్టరు) అయిన వారి వద్దనుండి యీ దిగువ నుదహరించిన పనులకుగాను నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు భవనముల శాఖ గారిచే 14—3—69 తేది సాయంకాలము గం॥ 4 వరకూ తీసుకొనబడును. టెండర్లు అదే రోజు సాయంకాలము 4-15 గం॥లకు తెరువబడును.

2) టెండరు ఫారములు వగైరా ఆఫీసు పనివేళు కాలములో తేది 2-3-69 నుండి 10-3—69 తేది సాయంకాలము గం॥ 5—00 వరకూ అమ్మకపు పద్ధతిలో నున్నవి. టెండరు ఫారముయొక్క దిగువ నుదహరించిన ఖరీదు మొత్తమును నెల్లూరు డివిజను (R & B) ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారి పద్దుకు III అదర్ రెమిటెన్సెస్ (III Other Remittances) క్రింద చలాను కట్టి, టెండరు చలాను జతపరచి దరఖాస్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగారి ఆఫీసుకు పంపిన టెండరు పొందవచ్చును.

3) ధరావతు సొమ్ము దిగువ కనపరచిన పనులకుగాను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు భవనముల శాఖ, నెల్లూరుగారి పద్దుకు రెవిన్యూ డిపాజిట్టు (Revenue Deposit) క్రింద కట్టవలయును.

వరుస నెం.	పని వివరము	టెండరు ఫారము ఖరీదు	ప్రథమ ధరావతు సొమ్ము	కంట్రాక్టు కాల పరిమితి
		రు.	రు.	
1.	స్పెషల్ రిపేర్సు అర్డంకి దర్శి పాదిలి రోడ్డు కి.మీ. 22-53 నుండి 30-57 వరకు (పైలు 14 నుండి 19 వరకు)	25-75	2845	12 నెలలు
2.	అర్డంటి రిపేర్సు మద్రాసు కలకత్తా రోడ్డు కి.మీ. 241-40 నుండి 271-97 వరకు (పైలు 150/0 నుండి 169/2 వరకు)	25-75	2920	12 నెలలు
3.	స్పెషల్ రిపేర్సు ఒంగోలు నంద్యాల రోడ్డు కి.మీ. 210-82 నుండి 238-18 వరకు (పైలు 131 నుండి 148 వరకు)	25-75	2935	12 నెలలు
4	పూతలపేట నాయుడుపేట రోడ్డు కి.మీ. 112-65 నుండి 115-86 వరకు (పైలు 70/0 నుండి 71/6 వరకు) కాలేజ్ వేసు వైడెనింగుచేయుట	25-75	3980	12 నెలలు
5.	స్పెషల్ రిపేర్సు నాయుడుపేట దుగరాజపట్నం రోడ్డు కి.మీ. 12-87 నుండి 20-92 వరకు (పైలు 8/0 నుండి 13/0 వరకు)	25-75	2680	12 నెలలు
6.	స్పెషల్ రిపేర్సు మద్రాసు కలకత్తా రోడ్డు కి.మీ. 185-15 నుండి 188-37 వరకు (పైలు 115/0 నుండి 117/0 వరకు)	25-75	4225	12 నెలలు
7.	స్పెషల్ రిపేర్సు మద్రాసు కలకత్తా రోడ్డు కి.మీ. 196-42 నుండి 209-30 వరకు (పైలు 122/0 నుండి 130/0 వరకు)	25-75	3750	12 నెలలు

రహదార్లు భవనముల శాఖ, నెల్లూరు.
తేది 5—2—69

పి. సీతారామయ్య,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

బీహారులో ఐక్య సంఘటన ఏర్పాటు

శాస్త్రి నాయకత్వం: జనసంఘం చురేవీలు

పట్నా, ఫిబ్రవరి 21:

బీహారులోని ఎస్.ఎస్.పి. పి.ఎస్.పి.,లోక్ తాంత్రిక్, కాంగ్రెసు, మరికొన్ని పార్టీలతో కలసి ఐక్యసంఘటన రేపు ఇక్కడి సమావేశమై లోక్ తాంత్రిక్ కాంగ్రెసు నాయకుడైన శ్రీ భోలా పాస్వాన్ శాస్త్రిని నాయకుడుగా ఎన్నుకోగలదని తెలియవచ్చింది.

జనసంఘం, సంయుక్త కమ్యూనిస్టులతో కలసి ప్రస్తుతం తనకు 142 సభ్యుల బలం కలదని; ఇది ఒకటి రెండు రోజులలో 170 వరకు పెరుగుతుందని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ కిషోర్‌కుమార్ నిన్న రాత్రి పత్రికలవారితో చెప్పారు.

శ్రీ భోలాపాస్వాన్‌శాస్త్రి నేడు గవర్నర్‌ను కలుసుకుని, తనను బలపరుస్తున్న శాసన సభ్యుల మొదటి జాబితాను సమర్పించగలరని శ్రీ కుమార్ తెలిపారు.

బీహారులో ఎస్. ఎస్.పి., పి. ఎస్. పి. లోక్ తాంత్రిక్ కాంగ్రెసు సంఘటనకు నాయకుడుగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ భోలాపాస్వాన్‌శాస్త్రి నిన్న ఎన్నికైనారు.

బీహారులో మిశ్రమ ప్రభుత్వాల స్థానంకు, కాంగ్రెసు కాంగ్రెసేతర శిబిరాలలో న్న కూడా సుదీర్ఘమైన చర్చలు జరిగాయి.

ఎస్.ఎస్.పి. శాసనసభా పార్టీ నాయకుడు శ్రీ కర్పూరిఠాకూర్ పత్రికలవారితో మాట్లాడుతూ తమకు మొత్తము 318 మంది సభ్యులుగల శాసనసభలో ప్రస్తుతానికి 164 మంది సభ్యుల బలం కలదని, ఇది త్వరలోనే 170 కి పెరుగగలదని చెప్పారు.

కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడు సర్దార్ హరిహర్‌సింగ్, కర్పూరిఠాకూర్‌లు నడుకూడా గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోను కలుసుకుని తమ బలాబలాలను విడిపిస్తారు.

కాంగ్రెసు పార్టీవారు ప్రభుత్వం ఏర్పాటు చేసే కృషిలో జనతాపార్టీ, శోషిలోదల్, హల్—బార్కుండ్ పార్టీలోను, ఇండిపెండెంట్లలోను సంప్రదింపులు జరుపుతున్నారు.

ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి., లోకతాంత్రిక, కాంగ్రెసుల సంఘటనకు ఉపనాయకుడుగా శ్రీ కర్పూరి ఠాకూర్ (ఎస్. ఎస్. పి. శాసనసభా పార్టీనాయకుడు) ఎన్నికైనారు.

ఈ మూడు పార్టీలు కలసి శాసనసభలోని ఇరవైమంది సభ్యులను కలుపుకుని సంఘటన ఏర్పాటుచేసి మంత్రివర్గాన్ని స్థాపించడానికి సంకల్పించాయి.

బీహారు శాసనసభలో ఎస్.ఎస్.పి., పి.ఎస్.పి., లోక తాంత్రిక, కాంగ్రెస్‌ల మొత్తము బలం 90 ఉన్నది. నేడు మిగతా ప్రతిపక్షాలలో కలసిన సంఘటన సమావేశం ఏర్పాటు చేయబడుతున్నది.

ఈ సమావేశంలోకూడా శ్రీ భోలాపాస్వాన్ శాస్త్రి నాయకుడుగా ఎన్నిక కావచ్చునని పెద్దలవారు భావిస్తున్నారు.

ఇలా ఉండగా రాష్ట్ర జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఠాకూర్‌ప్రసాద్ నిన్న రాత్రి పత్రికలవారితో మాట్లాడుతూ కాంగ్రెసేతర ప్రభుత్వంలో చేరడానికి తమ పార్టీ నిర్ణయించినదని చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వము ఏర్పడితే దానిలో చేరకుండా, బలపరుస్తుందని జనసంఘం లోగడ ప్రకటించింది.

ఇరాక్‌లో మరి 7గురు గూఢచారుల ఉరితీత

బీరుట్, ఫిబ్రవరి 21: ఇరాక్ ప్రభుత్వం నిన్న తెల్లవారు ఏడుగురు ఇజ్రేలీ గూఢచారులను ఉరితీసి, వారి మృతదేహాలను బాగ్దాద్ వీధులలో ప్రజలకు హెచ్చరికగా వ్రేలాడదీసింది.

ఇరాక్ రాజధానిలో ఇలావేరొక గూఢచారులను ఉరితీసి మృతదేహాలను వేలాడదీయడం నెలరోజుల్లో ఇది రెండవసారి.

ఇరాక్ సైనిక రహస్యాలను ఇజ్రేల్‌కు అందజేస్తున్నారన్న ఆరోపణపై ఈ ఏడుగురికి మరణశిక్ష విధించడం జరిగింది. ఈ ఏడుగురూ ఆరబ్బులేనని ప్రకటించారు.

గవర్నర్ల నియామకం రాష్ట్రపతికే అధికారం

కలదని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 రాష్ట్రాలలో గవర్నర్లను నియమించే అధికారం ఒక్క రాష్ట్రపతికే వున్నదని కేంద్రప్రభుత్వ న్యాయనిపుణులు నిన్న వివరణ యిచ్చారు.

తమ రాష్ట్రంలో గవర్నర్‌ను మార్చాలని పశ్చిమబెంగాల్ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తిచేసినదన్నట్టు ఈ అధికారం సమస్య ఉత్పన్నమైనది.

రాష్ట్రపతి గవర్నర్‌ను కేంద్రమంత్రి వర్గం సిఫారసుపై నియమించేవారు. అయితే రెండు మూడేండ్లనుంచి పోకొత్త సంప్రదాయాన్ని అనుసరిస్తున్నారు. దానిప్రకారం గవర్నర్‌గా నియమించబడే వ్యక్తిపేరును ముందుగానే రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియజేస్తారు. పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం గవర్నర్‌గావున్న శ్రీ ధర్మవీర విషయంలో కూడా ఈ పద్ధతినే అనుసరించడం జరిగింది.

కొణితివాడ విద్యార్థులవితరణ

కొణితివాడ, ఫిబ్రవరి 21 : కొణితివాడ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామ పెద్దలు దగ్గర, కొట్ల వద్ద, తదితరుల దగ్గర రెండు వందల రూపాయలు వసూలుచేసి అందు నూరు రూపాయలు తెలంగాణ ప్రాంతంలో సజీవ దహనము చేయబడ్డటువంటి రంగారావు కుటుంబమునకు సునియార్డరు చేశారు. మిగిలిన 100 రూపాయలు తెలంగాణ ప్రాంతంనుంచి వచ్చిన ఆంధ్రుల రక్షణార్థమై కృష్ణాజిల్లా కలెక్టరుకు పంపించమని తహసీల్దారుకు ఇచ్చారు.

ఆకాశవాణి

ఆదివారం, ఫిబ్రవరి 23

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 స్తుతిమాల 7.55 సూక్తిముక్తావళి 8.30 టి. టి. సీత.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 రెండు నాటికలు.

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 పెలుగు బాట 7.30 లలిత సంగీతం 7.45 తరుణ భారతి 8.15 మారుతున్న సమాజం 8.25 ఆకా. పదకవల్లి 8.30 మీరు కోరిన పాటలు 9.15 రాగం, తానం, పల్లవి 10.00 విజయనాద వలె 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగంధ సంగీత్. 2.30 బచ్చాంకలియే.

రా. 8.00 నర్సం 8.30 సితార్ 9.00 చిత్రవధ్యే 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 హిందీ పాటలు 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.40 పసిడి పంటలు 3.00 రెండు నాటికలు.

సా. 5.30 వీణ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 భక్త హర్యండేయి 7.15 పంటసీమలు 7.45 తరుణభారతి 8.15 చిత్రతరంగిణి 9.15 రాగం, తానం, పల్లవి 10.00 వీణ 10.5 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.50 వయోలిన్ 7.30 చిత్రగానం 8.00 పెల్లిపై 8.15 వి.ఎస్. కృష్ణమూర్తిరావు 9.30 సీతా కళ్యాణం 10.30 హిందూస్థానీ సంగీతం

మ. 12.00 కమలా అనంతకృష్ణన్ 12.30 సూర్యకాంతి 1.00 వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 పిల్లలకు 3.00 మీరు కోరిన పాటలు 3.30 నాటక సప్తాహం.

4.30 ఎన్.సి. సుందరవల్లి 5.30 చిత్రగానం 6.30 వీణ, వయోలిన్ 6.45 చిత్రగానం 8.30 రూపకం 10.30 వీణ 11.00 జనగణమన.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

తిరుమల తిరుపతి దేవస్థానములు
ప్రకటన
తిరుపతి యందలి టి. టి. డి. కాటేజీలు మరియు హాస్టళ్లు అన్నియు తేది 21—2—1969 నుండి ఆన్‌లైన్ తెరువబడును.
పి. తనకతూషణం,
తిరుపతి
తేది 17-2-69 } ఫారెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

హాయిదాగా చెల్లింపుపై ట్రాన్సిస్టర్
ప్రపంచ ప్రఖ్యాత నేషనల్-డీలక్స్ 3బ్యాండ్ ఆల్‌వేవర్స్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను వెలకు రు.10 వంతున చెల్లించే పద్ధతిన పొందండి. వెంటనే వ్రాయండి.
Japan Agencies (AP-10)
P. B. 1194, Delhi—6.

బెంగాల్ లాంపు
వెలుగు ద్వారా చీకట్లు మటుమాయ మగును
భారతీయుల మొదటి లాంపు
1932
బెంగాల్
ఆంధ్రప్రదేశ్ కాలిక్ వర్క్స్ లిమిటెడ్
జి. ఎ. పరుశురాము & కో.
హైదరాబాద్ - A. P.

ఇంప్‌కాప్స్
తోటి మానవుల సేవలో పాతిక సంవత్సరాలు...
భారతీయ వైద్యం చేసేవారు 224 మంది చేరి 1944 లో సహకార పద్ధతిలో ప్రారంభించిన తొలి ఫార్మసీ. ఆయుర్వేద, సిద్ధ, యునాని వైద్య పద్ధతుల సమున్నతత, దేశీయ మూలికలపై పరిశోధన, పూర్వకాలపు విశిష్టతముల సూత్రాల ప్రమాణీకరణ, శుద్ధీకరించిన నూనెలు మార్కెట్‌లోనికి రానుండ నివారించడము—ఈ సంస్థ లక్ష్యాలు. కాలక్రమేణా ఈ సంస్థ ఇంకా పదవులు వైద్యుల నమ్మకాన్ని ఆర్జించింది. ప్రజల విశ్వాసం పెంపొందింది. ఉత్పత్తిని అధికం చేయటానికి, పెరుగుతున్న గిరాకీని పోటీరేట్లతో అందుకొనటానికి, ఈ సంస్థ కర్మాగారం ఆధ్యాధునిక యంత్రాలను సమకూర్చుకున్నది.
జాతిని ఆరోగ్యవంతము, బలిష్ఠము చేయటానికి తోడ్పడుతున్నది.
మాన్యులైన సర్దార్ ఉజ్జల్‌సింగ్ రజతోత్సవాన్ని ప్రారంభిస్తారు
ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్, కోఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్
IMPCOPS అడయారు, మదరాసు-20
జాతిని ఆరోగ్యవంతము, బలిష్ఠము చేయటానికి తోడ్పడుతున్నది.
CAPT. SRINIVASA MURTI BLOCK
CAPTAIN SRINIVASA MURTI RESEARCH INSTITUTE
THE INDIAN MEDICAL PRACTITIONERS' CO-OPERATIVE PHARMACY & STORES LTD
IMP/653/T



గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. ఫాల్గుణ శు. షష్ఠి

1969 సం. ఫిబ్రవరి 22 శనివారం శని: షష్ఠి: సా. 6.59, భరణి: రా. 3.30, వర్జ్యం: ప. 11.53 మొదలు 1.37 వరకు.

1969 సం. ఫిబ్రవరి 23 ఆదివారం అది: సప్తమి: రా. 8.53, కృత్తిక: తె. 6.03, వర్జ్యం: సా. 4.46 మొదలు 6.32 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మ పథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. ఫాల్గుణ శు. షష్ఠి
శనివారం

ఐకమత్యం కోసం విజ్ఞప్తి

1967 జనవరి ఎన్నికల అనంతరమే దేశంయొక్క రాజకీయ చిత్రంలో మార్పులు వచ్చాయి. ఇప్పుడు మధ్యంతర ఎన్నికలతో ఆ మార్పులు మరీ తీవ్రతరం అయినాయి. ఈ విషయాన్ని ప్రధానమంత్రి గ్రహించినంతగా మరి ఇంకొకరు గ్రహించలేదని లోక్‌సభలో అవిశ్వాస తీర్మానంపై చర్చలో ఆమె ప్రసంగాన్ని బట్టి విదితం అవుతున్నది. అందువల్లనే ఆమె తమ ప్రసంగంలో ప్రతి ఒక పార్టీకి, దేశంలో ప్రతి ఒక్క ప్రభుత్వానికి దేశ ఐకమత్యాన్ని కాపాడవలసిన ఆవశ్యకతను గురించి విజ్ఞప్తి చేశారు.

అయితే దేశంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద పార్టీ. ముందు ఆ పార్టీ తనలో ఐకమత్యాన్ని, ప్రగతితత్వాన్ని నాడంయుంకోగలిగితే, అప్పుడు తక్కిన పార్టీలతో, ప్రభుత్వాలతో కలసి కాంగ్రెస్ పార్టీ గూడా దేశయొక్క ఐకమత్యం కోసం శక్తివంతంగా కృషి చేయకలుగుతుంది. కాంగ్రెస్ పార్టీలో అంతా సవ్యంగా లేదనడానికి బొంబాయిలో శివసేన అల్లరులు, ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఉద్యమం ప్రధాన ఉదాహరణలు. మైసూర్ మహారాష్ట్ర సరిహద్దుల వివాదాన్ని ఈ పాటికి పరిష్కరించి ఉంటే శివసేన వంటివి తలయెత్తేవి కావు. ప్రాంతీయ, రాష్ట్రీయ దురభిమానులు గూడా హద్దులు దాటి జాడ్యంవ్యాపించినట్లు వ్యాపించి ఉండేవి కాదు. జరిగిన 20 సంవత్సరాలలో దేశం అంతటా కాంగ్రెస్ ఏకఛత్రాధిపత్యం వెలయించిన రోజుల్లో, అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెస్ ప్రభుత్వాలే అధికారంలో ఉన్న రోజుల్లో ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పుడు కూడా అటు మహారాష్ట్రలో, ఇటు మైసూర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నాయి. ఈ సమస్యను వారు తేలికగా పరిష్కారం చేసుకోవచ్చు. కాని కాంగ్రెస్ వారిలో కాంగ్రెస్ వారికే పడని కారణం చేత, ఆ సమస్య పరిష్కారం కాక, విపరీతాలకు దారితీస్తున్నది. మరి ఈ వ్యవహారంలో ఇతరులను మాట అని ప్రయోజనం ఏమిటి? కాంగ్రెస్ తన గృహాన్ని దక్కదిద్దుకోలేనందువలన ఈ విపరీతాలు దేశంలో ఆవిర్భవిస్తున్నట్లు ఎవరైనా విమర్శిస్తే దానికి ఎవరు బాధ్యులు? ఈ విమర్శకు కాంగ్రెస్ పార్టీవారు ఏమి సమాధానం ఇస్తారు?

తెలంగాణా వ్యవహారం ఉన్నదంటే, అది ఈ సరిహద్దుల వ్యవహారం కంటే ఘోరమైంది. ఈ విషయాన్ని గూర్చి మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ప్రాంతీయ అసమానత్వాల, ప్రాంతీయ దురభిమానాల వల్లే ఉద్యమం తలయెత్తింది అంటే, అది సహేతుకంగా కన్పించదు. ఆంధ్రదేశంలో తెలంగాణాకన్నా వెనకబడిన ప్రాంతాలు ఉన్నాయి ప్రతి రాష్ట్రంలో ఈ హెచ్చుతగ్గులు ఉంటూనే ఉన్నాయి. అటువంటి చోట్ల ఎక్కడా తలయెత్తని ఈ ఉద్యమం ఇక్కడే ఎందుకు తలయెత్తింది? ఇందుకు స్వార్థపరులు కారణమని, స్వార్థపరులైన రాజకీయవేత్తలు కారణమని కొందరు అంటున్నారు. అయితే అప్పుడు ఈ అసమానత్వాల వాదం ఏమవుతుంది? ఆ స్వార్థపరులు ఎవరు? ఎక్కడివారు? ఎందుకు ఈ రకమైన ఉద్యమాన్ని రెచ్చగొట్టారు? అందువల్లనే దీనిని గురించి విచారణ జరిపించవలసిన అవసరం ఉంది ఇతర రాజకీయ పార్టీలు ఇప్పుడు కాంగ్రెస్‌లోని తగాదాలే ఇట్లా విపరీతానికి సంఘటనలుగా వికటించాయి అంటున్నారు ఈ ఉద్యమం దగ్గర కూడా అదే మాట వినిపిస్తున్నది. కాంగ్రెస్ "ఇల్లు" చక్కగా ఉంటే, ఇటువంటి సంఘటనలు జరిగేవి కావన్న అర్థం ఇక్కడ ప్రతీతం అవుతున్నది. ఈ ఉద్యమాన్ని గురించి రాష్ట్రంలో అధికారంలోఉన్న వారిగూడా ఏకార్థమితిత్వం కన్పట్లుతోదదు కాబట్టి ఇతర పార్టీలకు విజ్ఞప్తి చేసి లాభం ఏమిటి?

దేశం ఐకమత్యాన్ని కాపాడవలసిన ఆవశ్యకతను గురించి కాదనరు ఆ ఖ్యాతి దెబ్బతింటే, అఖిలభారతజాతి దెబ్బతింటుంది ఈ ఐక్యతను కాపాడటంలో సంరక్షించడంలో ఇతర పార్టీల, ప్రభుత్వాల అండదండలు, మద్దతు కేంద్రానికి ఉండవలసిందే; కాని ముందు కేంద్రం తన పార్టీని, తన మనుష్యులను పక్కదిద్దుకోని వక్షంలో పరిస్థితి ఇట్టే కన్నా భిన్నంగా ఉంటుందని ఆశించడానికి అవకాశం కన్పించదు. మరి ఈ విషయాన్ని గురించి కాంగ్రెస్ నాయకత్వం ఆలోచించిందా? ఆత్మపరీక్ష చేసుకున్నదా? కాంగ్రెస్‌వారి ఆధీనంలో ఉన్న రాష్ట్రాలలో ఉన్న లుకలుకలు అగమ్యగోచరంగా ఉంటూ ఉన్న సంగతిని పరిశీలించిందా? తెలంగాణా ఉద్యమం అందుకు ఒక ఉదాహరణం. ఇటువంటి అగమ్య స్థితి నుంచి ముందు కాంగ్రెస్ బయటపడవలసివ్వడం దేశంలో పరిస్థితులు ఒక ఎద్దతిలో పడటానికి ఆకారం ఏర్పడుతుంది.

ఇప్పుడు లోక్‌సభలో వచ్చిన అవిశ్వాస తీర్మానంపై ప్రభుత్వాని కనుకూలంగా వచ్చిన ఓట్ల సంఖ్యను బట్టి చూస్తే దేశ ఐక్యత సంరక్షణలో ఇతర పార్టీలు గూడా ప్రభుత్వంతో సహకరించి పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు స్పష్టంగా విశదం అవుతున్నది. అయితే ప్రభుత్వం, ఆ ప్రభుత్వం యొక్క పార్టీ, తమ అతః కల్లోలాలను పరిష్కారం చేసుకోగలిగిన నాడు, స్వస్వరూపం సంగతి తెలిసి వ్యవహరించిన నాడు ఇంకా ఎక్కువగా అందరు ఏక మనస తతో కృషి చెయ్యడానికి ఆస్కారం లభిస్తుంది. ఇప్పుడు కాంగ్రెస్ నాయకత్వానికి ఇట్లా ఆత్మపరీక్ష చేసుకొని, తన్ను తాను సంస్కరించుకోగల శక్తి ఉన్నదా అన్న దే ఆలోచించుకోవలసి ఉంది.

స్పెయిన్‌కు పొగాకు ఎగుమతి: కేంద్ర వాణిజ్య శాఖ తాత్కారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 21 : గుంటూరు ప్రాంతంలో వ్యాపారస్తుల వద్ద, రైతులవద్ద గత నాలుగేళ్లుగా నిల్వపడిపోయిన రూ. 1న్నర కోట్ల విలువైన బ్యారన్ పొగాకు స్పెయిన్‌కు ఎగుమతి చేయుటకు తగిన ఆర్డర్ సంపాదించినట్లు ప్రభుత్వ వాణిజ్యసంస్థ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. టాండన్ ఇటీవల ఢిల్లీలో తెలియజేశారు. అయితే గత మాసంలో కేంద్రప్రభుత్వ వాణిజ్యశాఖ ఉపకార్యదర్శి గుంటూరు వచ్చినప్పుడు బొంబాయిలోని ఒక ప్రైవేట్ వ్యాపారసంస్థ గుంటూరు పొగాకు ఎగుమతి చేయుటకు తగిన ఆర్డర్ సంపాదించిందని స్పష్టంగా చెప్పారు. తాము ఆర్డర్ సంపాదించినట్లు ప్రభుత్వ వాణిజ్యసంస్థ అధ్యక్షుడు, ప్రైవేట్ వ్యాపారసంస్థ ఆర్డర్ సంపాదించిందని వాణిజ్య అధికారి విభిన్నమైన ప్రకటనలు చేయడంవల్ల ఇక్కడి చిరకాలంగా పొగాకు నిల్వచేసియున్న వ్యాపారులు రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇక్కడి వ్యాపారులు, రైతులు ప్రభుత్వ వాణిజ్యసంస్థ రంగంలోకి వచ్చి నిల్వవున్న పొగాకు న్యాయసమ్మతమైన కనీసధరకు సేకరించి ఎగుమతి చేయాలని కోరుతున్నారు. దీనివల్ల వ్యాపారస్తులు, రైతులు సక్రమమైన ధర రాబట్టడానికి వీలుంటుంది. కాని కేంద్ర వాణిజ్యశాఖవారు ప్రభుత్వ వాణిజ్యసంస్థ ఎన్.టి. సితోషు రంగంలోకి రాకుండా బొంబాయిలోని ప్రైవేట్ వ్యాపారసంస్థయే స్వయంగా రంగంలోకి దిగి గుంటూరువచ్చి పొగాకు కొనుగోలు చేయాలని, చేయగలదని పదే పదే ప్రకటించారు. ఈ సందర్భంలో గుంటూరునుండి వెళ్లిన అనేక ప్రతినిధివర్గాలకు పై సమాధానం చెప్పి కేంద్ర వాణిజ్యశాఖ పంపిస్తున్నది. బొంబాయిసంస్థ రంగంలోకి వచ్చినట్లయితే రైతులకు, వ్యాపారులకు న్యాయమైనధర వస్తుందన్న నమ్మకంలేదు.

దీనినిబట్టి బొంబాయిలోని ప్రైవేట్ వ్యాపారసంస్థకు, గుంటూరు వ్యాపారస్థుల నుండి హెచ్చులాభాలు సంపాదించుకొనడానికి అవసరమైన వసతి కల్పించడమే కేంద్ర వాణిజ్యశాఖ, ప్రభుత్వ వాణిజ్య సంస్థల అభిమతముగా కనబడుచున్నదని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

ఇక్కడి పొగాకు నిల్వలను వస్తుమార్పిడి పద్ధతిపై స్పెయిన్‌కు ఎగుమతి చేయడానికి గత డిసెంబర్‌లో భారతప్రభుత్వం, స్పెయిన్ వాణిజ్యసంస్థల మధ్య ఒప్పందం జరిగింది. దానిప్రకారం ఇక్కడనుండి ఎగుమతి అయిన పొగాకువిలువ మేరకు స్పెయిన్‌నుండి రసాయనాలు తదితర వస్తువులు దిగుమతి చేసుకోవాలి. కేంద్ర వాణిజ్యశాఖ ఉపకార్యదర్శి లోగడ ఇక్కడి యిచ్చిన హామీ ప్రకారం జనవరి మాసాంతం లేదా ఫిబ్రవరి ఆరంభంలో ఎగుమతులు జరుగుతాయని, స్పెయిన్ వాణిజ్య బృందం వస్తుందని చెప్పారు. కాని ఈ సందర్భంలో సాధించిన పురోగతి ఏమీ కన్పించలేదు. సరికదా మధ్యవర్తిగా బొంబాయి వ్యాపారసంస్థ రంగంలో ప్రవేశించడం ఇక్కడి వ్యాపారవర్గాలకు విస్మయం కల్గిస్తున్నది.

తాష్కెంట్ ప్రకటన అమలులో జాప్యం

సుప్రీం సోవియట్ అధ్యక్షుని విచారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: తాష్కెంట్ ప్రకటన అమలు జరుగుటంలో కలుగుతున్న జాప్యంపట్ల సుప్రీం సోవియట్ అధ్యక్షుడు శ్రీ స్వీరిడనోవ్ నిన్న యిచ్చట విచారం వ్యక్తం చేశారు. అయితే యీ జాప్యం భారత, పాకిస్తాన్ దేశాలకు ఎవరివలన జరుగుతున్నదో చెప్పటానికి ఆయన నిరాకరించారు.

లోకసభాపతి అహ్వానంపై శ్రీ స్వీరడనోవ్ గత 10 రోజులనుండీ భారతదేశంలో పర్యటన జరుపుతున్నారు.

నిన్న ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రధానితో తాము జరిపిన సమావేశం కేవలం లాంఛనప్రాయమైనదేనని పేర్కొన్నారు.

భారతదేశంలో తాము వివిధ నాయకులు, వాణిజ్యవేత్తలు, నిపుణులు, కార్మికులు, కర్షకులతో చర్చలు జరిపామని ఆయన చెబుతూ వీనివలన రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగు పడగలవని ఆశాభావం వ్యక్తం చేశారు.

మెరట్ భూములకు ఆయకట్టు సౌకర్యం

తూర్పు గోదావరి కలెక్టరు ప్రకటన

కాకినాడ, ఫిబ్రవరి 21 : తూర్పుగోదావరి జిల్లాకలెక్టరు శ్రీ పి. యస్. కృష్ణన్ యీ దిగువ ప్రకటన చేస్తున్నారు.

ఏ ఆయకట్టురోజైనా వుండి గత మూడేండ్లుగా పల్లపుసాగు అగుచున్న చిరక భూములకు ఆ యా ఆయకట్టులలో చేర్చుచున్న ప్రభుత్వ నిర్ణయము డెల్టా తాలూకా లన్నిటిలో అమలు కాబడింది. ఆవిధముగా సాగు చేసికొనుచున్న రైతులు, తాలూకాలోను గ్రామవాడలలోను పంచాయతీలోను ఆఫీసులలోను వుంచబడిన ఆయకట్టు రిజిస్టరులను పరిశీలించి అట్లు చేర్చబడుటకు అవకాశం వుండి పొరపాటున చేర్చబడని భూములు భూములు వెంటనే కలెక్టరుకు రివెన్యూ డివిజనల్ ఆఫీసరుకు, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివు యింజనీరుకు ఆ విషయమై దరఖాస్తులు పెట్టుకొనవలసినదని ఇందుమూలముగా తెలియజేయడమైంది. ఆ యా దరఖాస్తులు వాని అర్హతలనుబట్టి పరిశీలించబడతాయి. (స్వ. వి)

తెలంగాణా అల్లర్లకు కాంగ్రెస్ వర్గాల కలహాలే కారణం

లోక్‌సభలో శ్రీ పి. రామమూర్తి విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ప్రభుత్వంపై విశ్వాసం లేదంటూ లోకసభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు అతివాద కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. రామమూర్తి నిన్న సమాధానం చెబుతూ, కాంగ్రెస్ పార్టీలో అధికారానికై సాగుతున్న పోరాటం ఫలితంగానే యిటీవల తెలంగాణాలో అల్లరులు చెలరేగినట్లు పేర్కొన్నారు.

అనేక సంవత్సరాలుగా తెలంగాణకు కేటాయించిన నిధులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వినియోగించకుండా వున్నందున యీ అల్లర్లు జరిగాయని ఆయన చెబుతూ, ఆటుపంటిముఖ్యమంత్రి పదవిలో వుండటానికి అనర్హుడని శ్రీ రామమూర్తి అన్నారు.

పార్లమెంటు చేసిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బుద్ధిపూర్వకంగా అతిక్రమించారు. కాంగ్రెస్‌పార్టీలోని ప్రముఖులు యీ అల్లర్లలో భాగస్వాములుగా వున్నందున తెలంగాణా అల్లర్లపై న్యాయ విచారణ జరిపించటంలేదు అని కూడ శ్రీ రామమూర్తి విమర్శించారు.

శ్రీ రామమూర్తి ప్రసంగానికి ఒక కాంగ్రెస్ సభ్యుడు అడ్డువస్తూ కుచ్చికల్ నారాయణ్ మీ పార్టీలో దౌర్జన్యవాది కాదా అని అడుగగా, శ్రీ ఆర్. ఉమానాథ్ (మార్క్సిస్టు) సమాధానంచెబుతూ, అతడు (నారాయణ్) దేశ వ్యవహారాలశాఖ మనిషని అన్నారు.

బొంబాయిలో ఇటీవల దౌర్జన్యకాండ జరుపుతున్నప్పుడు ప్రభుత్వం ఎందుకు మిన్నకున్నదని తమ ప్రసంగంలో శ్రీ రామమూర్తి ప్రశ్నించారు.

బొంబాయిలో ఇటీవల సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ వాయుకు ప్రసంగించారని శ్రీ రామమూర్తి పేర్కొంటూ, యీ ప్రసంగాన్ని ఏ పత్రికకూడా ప్రచురించలేదని అన్నారు.

ఈ రౌడీమూకలు ఎన్ని యిళ్ళు తగులబెట్టారో, ఎంత ఆస్తినష్టపరిచారో ప్రభుత్వం ప్రకటించలేదు. వీరిపై ప్రభుత్వం ఏమి చర్య గైకొన్నదోకూడ శ్రీ చవాన్ వివరించలేదు అని శ్రీ రామమూర్తి విమర్శించారు.

పశ్చిమబెంగాల్, బీహార్, తదితర రాష్ట్రాలలో అల్పసంఖ్యాక ప్రభుత్వాలను కాంగ్రెస్ బలపరుస్తున్నట్లు శ్రీ రామమూర్తి విమర్శిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీకి 20 సంవత్సరాల కాంగ్రెసుకు ఎక్కడా పోలిక లేదని శ్రీ రామమూర్తి అన్నారు. 1937 ఎన్నికలలో గెలిచిన శ్రీ ఇబ్రహీంచేత మంత్రిపదవికి రాజీనామాచేయించినకాంగ్రెసువేరు, యీ నాడు కాంగ్రెసు వేరు అని శ్రీరామమూర్తి అన్నారు. ఇప్పుడు గవర్నర్‌ద్వారా ప్రభుత్వాలనుపడగొట్టడం, అల్పసంఖ్యాకవర్గాల ప్రభుత్వాలను బలపర్చటం యీనాటి కాంగ్రెస్ లక్ష్యాలని శ్రీ రామమూర్తి అన్నారు.

అమన్ వీగుటలో కొట్లాట ఒకరిమృతి

అమ్మాన్, ఫిబ్రవరి 21: పాలస్తీనా విమోచన సంస్థలోని రెండు వర్గాల మధ్య నిన్న అమన్ మధ్య భాగంలో వీధులలో జరిగిన పోరాటంలో ఒక వ్యక్తి మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు.

నిన్న ఉదయంమొదలైన యీ పోరాటం సాయంత్రం వరకు కొనసాగుతూనే వున్నది.

భారత్, ఇండోనీషియా స్నేహ సంబంధాల అభివృద్ధి

—డాక్టర్ మాలిక్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21.

భారత్, ఇండోనీషియా ఉభయదేశాల సంబంధాలకు ప్రయోజనకరంగా వుండి, ప్రపంచశాంతికి దోహదకరం అయే సంభాషణల నిమిత్తం తాము భారత్ పర్యటనకు వచ్చామని ఇండోనీషియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదం మాలిక్ నిన్న రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో వియత్నాం, మధ్యప్రాచ్యం వంటి సమస్యలను ఎదుర్కొనుటకు విజయ విధానమును ఏటిస్థం చేయుటకు, యీ ఉభయ దేశాల సంబంధాలను దృఢతరం చేయటం అవ్యాకమని శ్రీ ఆదం మాలిక్ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

డాక్టర్ మాలిక్‌కు విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ స్వాగతం ఇచ్చారు.

శ్రీ దినేష్‌సింగ్ శ్రీ మాలిక్ మూడు విడతలు సంభాషణలు జరుపుతారు. గత సంవత్సరం శ్రీ దినేష్‌సింగ్, బ్యాంకాక్ వెళ్లినప్పుడు జరిపిన సంభాషణలు ప్రాతిపదికగా యిప్పుడు చర్చలు కొనసాగించడం జరుగుతుంది.

ఈ విధంగా పరస్పరం అభిప్రాయాలు తెలియ చేసుకొనే సంభాషణల వలన ఉభయ దేశాల సంబంధాలకే కాక, ప్రపంచ శాంతికి కూడా ప్రయోజనకరంగా ఉండగలదని డాక్టర్ మాలిక్ పేర్కొన్నారు.

డాక్టర్ మాలిక్ నాల్గురోజుల పర్యటనలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, ఉపప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్‌ని రేపు కలుసుకొంటారు. రాష్ట్రపతి డాక్టర్ హుస్సేన్‌ను యీ వారాంతంలో కలుసుకొంటారు.

డాక్టర్ మాలిక్ భారత్ పర్యటించటం 2 సంవత్సరాలలో ఇది రెండవసారి. తామీ పర్యటన చాల తక్కువ రోజులు జరుపుతున్నా, భారత్—ఇండోనీషియా సంబంధాలకు తమ పర్యటన చాల ప్రయోజనకరం కాగలదని డాక్టర్ మాలిక్ గట్టిగా చెప్పారు.

పతాకాలను వూపుతూ పలువురు భారత పౌరులు ఇండోనీషియా విదేశాంగమంత్రికి ఘన స్వాగతం ఇచ్చారు.

వారు మాలిక్‌కు పూలదండలతో ముంచెత్తివేశారు. భారత్—ఇండోనీషియా మైత్రి వర్ధిల్లాలి అనే నినాదాల అట్టలను వారు ప్రదర్శించారు.

డాక్టర్ మాలిక్ శనివారంనాడు, విదేశ వాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్‌ను కలుసుకొంటారు.

ఆదివారం నాడు భాక్రా సందర్శించుటకు చండీఘర్ వెళ్లి, ఆదురునాడు ఉదయం ఇక్కడ నుంచి కరాచీ బయలుదేరి వెడతారు.

హత్యారోపణపై దంపతుల అరెస్టు

విజయనగరం, ఫిబ్రవరి 21 : కొర్లాం గ్రామానికి చెందిన గండరాజు అప్పారాజును హత్యచేశారన్న ఆనుమానంపై విజయనగరం పోలీసులు పల్లికొండమ్మను, ఆమెభర్తముత్యాలును 19వ తేదీ ఉదయం అరెస్టు చేశారు.

హత్యానంతరం మృతదేహాన్ని పాతిపెట్టడం జరిగిందని పోలీసు దర్యాప్తుననుసరించి తెలుస్తున్నది. విజయనగరం పల్లెవాని చెరువుగట్టులో హత్య జరిగిందన్న ఆనుమానంపై పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే ఎముకలేం, రెండుకాళ్ళు లేవు. మృతుని గుర్తించడానికి వీలులేకుండా యీ అవయవాలు నరికిఉంటారని అనుమానిస్తున్నారు.

చనిపోయినవ్యక్తి అవివాహితుడు కొండమ్మతో సంబంధాన్ని కొనసాగించినట్టు ఆమె భర్త తీవ్రమైన అభ్యంతరం చెబుతూవచ్చినట్టు ఆ కథనం పేర్కొంటున్నది. ఒక కత్తులు, ముగ్గురు కుమారులుఉన్నారు. జనవరి 26వ తేదీన అనపల్లివానిచెరువు గర్భంలో కలియ ఏలసిందిగా ఆమె మరణించిన వ్యక్తికి వర్తమానం పంపినట్టు పోలీసు కథనాన్ని సరించి తెలుస్తున్నది. ఆ ప్రకారం అతడు అక్కడకు వెళ్ళాడట. ఆమె భర్త తదితరులు అతనిని అక్కడ హతమార్చారని పోలీసుల ఆరోపణ.

శవపంచాయితీ జరిగింది. విజయనగరం పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి. వి. వి. సత్యనారాయణ, పోలీసు సి. ఐ. శ్రీ బి. నారాయణప్పడులు దర్యాప్తు చేశారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. వి. శ్రీరామకుమార్ పర్యవేక్షణలో జరిగింది. శవాన్ని గుర్తించడం, పై రెండు అరెస్టులు జరుగడం జరిగింది. (స్వ. వి.)

కాశ్మీర్‌లో పాక్ హైకమీషను విధ్వంసక చర్యలు

రాజ్యసభలో పలువురు సభ్యుల ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : కాశ్మీర్‌ను బలప్రయోగంద్వారా స్వాధీనం చేసుకోటం జరుగుతుందని పాకిస్తాన్ మాజీవిదేశాంగమంత్రి శ్రీ భుట్టో చేసిన ప్రకటన గురించి దవుత్య స్థాయిలో సంప్రతింపులు సాగించే విషయం ప్రభుత్వం పరిశీలించగలదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న రాజ్యసభలో పేర్కొన్నారు.

ఒక అనుబంధ ప్రశ్నకు జవాబు చెప్పుతూ శ్రీ దినేష్‌సింగ్ పై విధంగా అన్నారు.

భారత్‌లో పాకిస్తాన్ హైకమీషనరు, కొందరు హైకమిషన్ అధికారులు కాశ్మీర్‌లో విధ్వంసక కార్యకలాపాల కోసం ఆర్థిక సహాయం అందజేస్తున్నారని నిన్న రాజ్యసభలో పలువురు సభ్యులు ఆరోపించారు. ఇట్టి కార్యకలాపాలను అంతం చేయటానికి ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"సభ్యులు పేర్కొన్న కార్యకలాపాలలో కొన్ని విదేశాంగమంత్రి పేర్కొన్నారు. దేశశ్రేయస్సుకు భంగకరమైన కార్యకలాపాలు జరుపుతున్న వ్యక్తులు ఎవరయినా బయటపడినప్పుడు వారిని దేశం విడిచి వెళ్ళవలసిందిగా అడిగామని శ్రీ దినేష్‌సింగ్ పేర్కొన్నారు.

పాకిస్తాన్ హైకమిషన్‌కు, కాశ్మీర్‌లో కొందరు వ్యక్తులకు మధ్య ముఖ్యంగా మీర్వాయిజ యూసఫ్‌షా వృత్తి విషయమై జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల గురించి జమ్ము, కాశ్మీర్ ముఖ్యమంత్రి తీవ్ర అభ్యంతరం తెలిపారని, విదేశాంగమంత్రి అంతకుముందు శ్రీ సయ్యద్ హుస్సేన్‌కు జవాబుగా చెప్పారు.

"విదేశీ దవుత్య ఉద్యోగులు, భారత పౌరులతో సమావేశం అవటంపై ఆంక్షలు లేక పోయినా, వారు కొన్ని విషయాలను పాటించవలసి వుంటుంది. ఈ విషయం పాకిస్తాన్ హైకమిషనరుకు తెలియచేయటం జరిగింది" అని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

భారత అంతరంగిక వ్యవహారాలలో పాకిస్తాన్ హైకమిషనన్, ఇతర విదేశీ రాయబార కార్యాలయాలవారు జోక్యం కలుగజేసుకొనకుండా చూచేందుకు ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకున్నది అని శ్రీ ఎ. జి. కులకర్ని ప్రశ్నించారు. ఏ విదేశాలకు చెందిన దవుత్య ప్రతినిధులు అయినాసరే, ఎవ్వరూ కూడా దేశ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని భావించబడుతున్నదనీ ఈ విషయం పాకు హైకమిషనర్‌కు తెలియజేశామనీ శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

కాశ్మీర్ తగాదాను ఐక్యరాజ్యసమితి నుంచి తొలగించివేసి బలప్రయోగంద్వారా కాశ్మీర్‌ను చేజిక్కించుకోటం జరుగుతుందని శ్రీ భుట్టో చేసిన బెదరింపు గురించి శ్రీ కులకర్ని ప్రస్తావించారు.

శ్రీ భుట్టో ఏమిచెప్పారో వాటి గురించి పత్రికావార్తలను ప్రభుత్వం చూచిందనీ, యిందులో ఏమిచేయవలసి వున్నదో దవుత్య స్థాయిలో యీ విషయమై సంప్రతింపులు జరిపే విషయం ప్రభుత్వం పరిశీలించగలదని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

పాకిస్తాన్ దాడిచేసే పక్షంలో దేశాన్ని రక్షించే విషయంలో ప్రభుత్వం తన బాధ్యతలను పూర్తిగా గుర్తెరిగి వున్నది అన్నారు శ్రీ దినేష్‌సింగ్.

కాశ్మీర్‌లోనే కాకుండా దేశంలో మరికొన్ని ప్రాంతాలలోకూడా పాకిస్తాన్ హైకమిషనరు విధ్వంసక కార్యకలాపాలలో ప్రమేయం కల్పించవలసి వుంటుంది. ఈ విషయం పాకిస్తాన్ హైకమిషనరుకు తెలియచేయటం జరిగింది" అని శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

"విచక్షణ చూపమని పాకిస్తాన్ హైకమిషన్‌ను అడిగామని సభకు చెప్పి, మంత్రి సంతృప్తి చెంది వూరుకొంటున్నారా?" అని అడిగారు.

గతంలో ప్రభుత్వం అవశ్యకం అని అనుకొన్నప్పుడు కొందరు వ్యక్తులను దేశంనుంచి పంపివేయటం కూడా జరిగింది అని విదేశాంగ మంత్రి అన్నారు.

68-69 ఆర్థిక పరిస్థితి సమీక్ష

(1 వ పేజీ తరువాయి)

యీ పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

వర్తమాన 1968—69 సంవత్సరంలో వ్యవసాయ వస్తువుల ఉత్పత్తి గత ఏడాది మాదిరిగానే 960 లక్షల టన్నులు ఉండగలదని యీ సర్వేలో అంచనా వేశారు. గత ఏడాది కన్నా పారిశ్రామికోత్పత్తి ఐదు లేదా ఆరు శాతం, ఎగుమతులు 8 లేదా 9 శాతం పెరగవచ్చు. ఈ పరిస్థితికి ధరల స్థిరీకరణ తోడ్పడంతో గిరాకీకి తగ్గ వస్తువుల సరఫరా జరిగింది.

పన్నుల అభివృద్ధిని ప్రస్తావించి, 1968—69లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం లోటు బడ్జెట్ అంచనా రు—313 కోట్లు (కేంద్రం వాటా రు 289 కోట్లు, రాష్ట్రాల వాటా రు 24 కోట్లు) కన్నా తక్కువ కాగలదనీభావిస్తున్నట్లు సర్వేలో పేర్కొన్నారు.

విదేశ సహాయం, ఆర్థిక లావాదేవీల పరిస్థితిని ప్రస్తావించి, విదేశ సహాయం విషయం అనిశ్చితంగా ఉన్నప్పటికీ, వాణిజ్య లోటును బాగా తగ్గించినందువల్ల యీ పరిస్థితిలో మంచి అభివృద్ధి కనిపించిందని పేర్కొన్నారు.

ఆహార రంగాన్ని ప్రస్తావించి, అవాంతర నిల్వలకు, మరింత సంతృప్తికరమైన స్థాయికి ఆహార ధాన్యాలను సరఫరా చేయటానికి మరికొంత కాలంపాటు ఆహార ధాన్యాల దిగుమతి అవసరమని సర్వేలో పేర్కొన్నారు.

వచ్చే రబీ పంట కాలంలో పేకరణను, 1969 జూన్ ఆఖరుకు అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఏభై లక్షల టన్నులను కలిపి, పై మార్చి ఆఖరుకు ప్రభుత్వం వద్ద ఆహార ధాన్యాలు 35 లక్షల టన్నుల నిల్వ ఉంటాయని యీ సర్వేలో భావించారు.

చతుర్థ ప్రణాళిక ప్రారంభ సంవత్సరాలలో అధిక నిల్వలు చేయడానికిగాను అవాంతర నిల్వలను పెంచవలసి ఉన్నదని, ఆ తర్వాత విదేశాల నుంచి ఆహార దిగుమతులను రద్దు చేసే అవకాశం ఉంటుందనీ పేర్కొన్నారు.

నిడదవోలులో జూనియర్ కళాశాల

పరిశీలక సంఘం రాక

నిడదవోలు, ఫిబ్రవరి 21 పశ్చిమగోదావరిజిల్లా నిడదవోలులో 69—70 సంవత్సరంనుండి జూనియర్ కళాశాల స్థాపన అవకాశములు పరిశీలించడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం సంఘం శ్రీ కె. వి. యస్. శాస్త్రి నాయకత్వాన జిల్లావిద్యాశాఖాధికారితోకలి, 19వ తేదీన ఇక్కడకు వచ్చారు. ఇచ్చట జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాల భవనముల స్థలము చూచారు. పురప్రముఖులు చుట్టుపట్ల గ్రామముల పంచాయతీ సర్పంచ్‌ల వారిని కలుసుకున్నారు. స్థానిక పురప్రముఖ సంఘం అధ్యక్షులు డాక్టర్ బి. వి. యల్. యన్. రాజు పురప్రముఖుల తరపున శ్రీ ఆర్. అమ్మిరాజు ఇచ్చట కళాశాల అవసరమును వివ

బెంగాల్‌లో ఘంటు మంత్రివర్గం ఏర్పాటు

గవర్నర్ ఆహ్వానానికి అజయ్‌ముఖర్జీ సమ్మతి

కలకత్తా, ఫిబ్రవరి 21: పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీ ఈ ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నరును కలుసుకున్నారు.

శ్రీ ముఖర్జీ గవర్నర్‌తో అరగంటసేపు సమాలోచనలు జరిపారు. మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందని ఆయనను గవర్నర్ కోరారు అందుకు శ్రీ ముఖర్జీ అంగీకరించారు

శ్రీ ముఖర్జీ గవర్నర్‌ను కలుసుకున్నప్పుడు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. బాసు అక్కడే ఉన్నారు.

మంత్రివర్గం ఏర్పడేదీ, ఎన్ని గంటలకు అజయ్‌ముఖర్జీ చెప్పారు.

అజయ్ ముఖర్జీ

ప్రమాణస్వీకారంచేసేది, ఐక్యసంఘటనతోసమాలోచనలు జరిపిన అనంతరం చెబ్తానని శ్రీ ముఖర్జీ గవర్నర్‌కు చెప్పారు.

ముఖ్యమంత్రి పదవిని స్వీకరించనున్న శ్రీ అజయ్‌ముఖర్జీ రాజభవన్‌కు కారులో వెడుతున్నప్పుడు వందలాదిజనం, ముఖ్యంగా ఆఫీసులకు వెడుతున్న ఉద్యోగులు ఆ భవనం ఉత్తరద్వారంవద్ద గుమిగూడారు. శ్రీముఖర్జీ గవర్నర్‌ను కలుసుకున్న అనంతరం మెయిన్ రోడ్డువరకు నడిచివచ్చి ప్రజల అభివాదాలను అందుకున్నారు. జనం జిందాబాద్ అని నినాదాలు చేశారు. కొంతమంది ప్రజలు తమ నాయకునిపట్ల గౌరవ సూచనగా సాష్టాంగ దండ ప్రణామం చేశారు.

ఐక్య సంఘటన శాసన సభా పార్టీకి శ్రీ అజయ్‌కుమార్‌ముఖర్జీ నాయకుడుగాను, శ్రీ జ్యోతిబాసు ఉపనాయకుడుగాను ఎన్నికైనారని తెల్పుతూ ఐక్య సంఘటన సమావేశకర్త శ్రీ సుధీర్‌కుమార్ గవర్నర్ శ్రీ ధర్మవీరకు ఈ ఉదయం ఒక లేఖ పంపారు.

మంత్రివర్గం స్వరూప స్వభావాలనుగూర్చి ఐక్య సంఘటనలోని పార్టీలకు కల్పించవలసిన ప్రాతినిధ్యంగూర్చి ఈ ఉదయం ఐక్య సంఘటన సమావేశంలో చర్చలు ప్రారంభమయ్యాయి.

రాష్ట్రపతి పాలనను ఎప్పుడు రద్దు చేయవలసింది, నూతన శాసనసభ్యుల పేర్లు ఎప్పుడు ప్రచురించవలసిందీకూడా గవర్నర్‌తో తాము చర్చించామని శ్రీ ముఖర్జీ అన్నారు.

మంత్రులందరూ ఒకే రోజున ప్రమాణ స్వీకారం చేసేట్లు చూచేందుకు ఐక్యసంఘటన ప్రయత్నించగలదని ఆయన చెప్పారు.

కలకత్తా ఫిబ్రవరి 21: ఐక్య సంఘటన 32 అంశాల కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్తమంత్రివర్గం రాష్ట్ర ప్రజలకు సేవచేయగలదనీ శాసన సభ్యుల సహకారంతో మంత్రులు సమిష్టిగా వ్యవహరించగలరనే తమ విశ్వాసమనీ నిన్న యునైటెడ్‌ఫ్రంట్ పార్టీ నాయకునిగా ఎన్నికైన అనంతరం శ్రీ అజయ్‌ముఖర్జీ చెప్పారు.

లోకసేవకు సంఘ్ ప్రతినిధులు నిన్న ఫ్రంట్‌లోచేరి పార్టీ నాయకుని ఎన్నికలో పాల్గొన్నారు.

ఫ్రంట్ కన్వీనర్ శ్రీ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు ఐదుగురు యిదివరకటి ఫ్రంట్ సమావేశంలో పాల్గొన్నారుకాని నిన్నటి సమావేశంలో పాల్గొనలేదని చెప్పారు.

నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకొనడానికి వారంరోజులు ఎందుకు అవసరమైందని ప్రశ్నించగా, వెంటట్లో దెబ్బలాడుకొని, తర్వాత వ్యవహారానికి దిగడం జరిగిందన్నారు.

మంత్రివర్గ పరిమాణాన్ని గురించి అడగగా, యీసారి మంత్రివర్గం పెద్దదిగానే ఉంటుందన్నారు.

మంత్రివర్గ సభ్యుల సంఖ్య 28 వరకు ఉండవచ్చునని ఫ్రంట్ సన్నిహిత వర్గంవారు చెప్పారు.

కొత్తమంత్రివర్గం రేపే ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నదని భావిస్తు

జ్యోతిబాసు

న్నారు. తమకు కలిగిన విజయానికి ఆదివారం నాడు, పెద్ద ఉత్సవం జరపాలని ఫ్రంట్ నిర్ణయించింది.

విజయవాడలో విద్యార్థుల సమ్మె పరిస్థితి

విజయవాడ, ఫిబ్రవరి 21: విజయవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలల్లో గత రెండు రోజులుగా విద్యార్థులు హాజరైన సంఖ్య పెరిగినా యీ రోజు మరల క్షీణించింది.

ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాలల్లో యీ రోజు విద్యార్థులు ఎవ్వరూ హాజరు కాలేదని తెలుస్తోంది. రోజు యిరవై పాతికశాతం విద్యార్థులు హాజరయే పాలిటెక్నిక్ కళాశాలలో కూడా యీ రోజు విద్యార్థులు 10 లేక 15 మందికన్నా హాజరు కాలేదని తెలుస్తోంది. రోజూ మాదిరిగానే యీ రోజు కూడా ఐ. టి. ఐ.లో విద్యార్థు లెవ్వరూ హాజరు కాలేదు.

ఇక లయోలా కళాశాల, భవన్నారాయణ కళాశాలల్లో విద్యార్థులందరూ హాజరైనారు. క్లాసులన్నీ మామూలుగానే జరుగుతున్నాయి.

ఇట్టణంలో పరిస్థితి ప్రశాంతంగానే వుంది. 144వ సెక్షన్ 23 అర్ధరాత్రి వరకు అమలులో ఉంటుంది. పోలీసు ఉద్యోగులు తమ సిబ్బందితో వ్యానులలో పట్టణంలోని వివిధ ప్రాంతాలలో తిరిగి పరిస్థితులు పరిశీలిస్తున్నారు.

ఐ. టి. ఐ.

విజయవాడ, ఏలూరు, కాకినాడ, ఐ. టి. ఐ.ల విద్యార్థి ప్రతినిధులు మొన్న రాత్రి యిక్కడ ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థి కన్వీనర్ తీర్మానానికి కట్టుబడి సమ్మె కొనసాగించాలని తీర్మానించారు.

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల

కాకినాడలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు ఒక ప్రకటన చేస్తూ తమ కళాశాల నిరవధిక సమ్మె కొనసాగించగలదని మిగతా కళాశాలల విద్యార్థులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నాగాయలంకలోని జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు కూడా నిరవధిక సమ్మె జరపటానికి నిశ్చయించుకొన్నట్లు ఆ హైస్కూలు విద్యార్థి సంఘ ప్రతినిధొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

ప్రధాన్యాయమూర్తి ఆకస్మిక అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పిడుదుర్తి ఇళాల కోర్టులో ఒక రిట్ దరఖాస్తుపై వాదోపవాదాలు వింటూఉండగా అకస్మాత్తుగా అస్వస్థులైనారు. కోర్టు వాయిదా వేశారు. న్యాయమూర్తులంతా ఒకరువెంట ఉండి ఆయన గదిలోకి తీసుకు వెళ్లగా అక్కడ డాక్టర్ పరీక్షించి గాస్ట్రిక్(వాయు సంబంధమైన) రుగ్మత అని నిర్ధారణ చేశారు.

ఆర్. ఎస్. ఎస్. పై చవాన్ తీవ్ర విమర్శ

లోకసభలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకలాపాలపై వాగ్వివాదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఆర్. ఎస్. ఎస్ యొక్క సిద్ధాంతాలు, కార్యకలాపాలు దేశైక్యతకు అవరోధం చేస్తున్నాయని దేశీయాంగ మంత్రి వై. బి. చవాన్ నేడు ఆరోపించారు.

శ్రీ చవాన్ లోకసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం యిస్తూ రాష్ట్రీయ స్వయం సేవక సంఘంపై చట్టబద్ధమైన చర్య ఏదీ తీసుకోబోయేది లేదు అన్నారు. ఎందుకంటే ప్రజాభిప్రాయం మెలకువతో యీ పరిస్థితిని ఎదుర్కొన గలదని తాము ఆశించుకుంటున్నామన్నారు.

35 నిమిషాల పాటు జరిగిన చర్చలో జన సంఘంసభ్యులకు యితరప్రతిపక్ష సభ్యులలో కొందరికి మధ్య తీవ్ర వాగ్వివాదం చెలరేగింది.

అంతకు పూర్వం శ్రీ చవాన్ శ్రీ ఉమానాథ్ వేసిన ప్రశ్నకు సమాధానం యిస్తూ "ఆర్. ఎస్. ఎస్. వారు ముస్లిం అల్పసంఖ్యాక వర్గం వారిపట్ల అనుసరిస్తున్న విధానం నిస్సందేహంగా తప్పు" అన్నారు. వారు అఖండ హిందూ జాతీయతను గురించి మాట్లాడుతున్నారని, తాము యీ దృక్పథాన్ని అంగీకరించ జాలమని దేశీయాంగ మంత్రి అన్నారు.

శ్రీ ఉమానాథ్ ప్రభుత్వం ఆర్. ఎస్ ఎస్. కార్యకలాపాల నరికట్టే చర్యలను తీసుకుంటున్నదా? అని ప్రశ్నించారు.

"దీనిని అరికట్టడానికి తీవ్రంగా అలౌకిక రాజ్యాంగ విధానాన్ని ప్రసారం చేసి, ఆర్. ఎస్. ఎస్. సిద్ధాంతాలను వమ్ము చేయటమే సరియైన మార్గం అని శ్రీ చవాన్ అన్నారు.

జనసంఘం సభ్యులు ప్రత్యేకించి శ్రీ శ్రీచంద్ గోయెల్, శ్రీ కచ్చవాయ్, శ్రీ జగన్నాథరావు జోషీలు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కార్యకలాపాలు యీ దేశంలో అనాదిగా వస్తూవున్న కొన్ని సంప్రదాయాలను సంస్కృతిని అనుసరిస్తున్నాయని సమర్థించారు.

శ్రీ జోషి ఆర్. ఎస్. ఎస్. పై వచ్చిన ఆరోపణల పట్ల ఆగ్రహంగా మాట్లాడుతున్నప్పుడు శ్రీ చవాన్ "సభ్యునికి అంత కోపం వెందుకో తమకు అర్థం కావటంలేదు అన్నారు. దానిపై శ్రీ జోషీ "నా కెందుకు కోపం రాకూడదూ?" అన్నారు.

శ్రీ చవాన్ దానిపై "పికు కోపం రావచ్చును ప్రాథమిక హక్కే గాని మీతో ఏకీభవించకుండా వుండటానికి కూడా యితరులకు హక్కు ఉన్నదని గ్రహించాలిగా" అన్నారు.

శ్రీ జోషీ "కేవలం హిందువులకు మాత్రమే చట్టాలు నిబంధనలు చేయటం ప్రభుత్వానికి సుంచిదా?" అని అడిగారు.

శ్రీ చవాన్ "కొన్నివ్యక్తిగతమైన సమాత్రాలు చట్టాలూ వున్నాయికాని ప్రాథమిక విషయాలలో హిందూ రాజ్యాంగం, ముస్లిం రాజ్యాంగం అనిరెండురకాలు లేవు. ఒకటే రాజ్యాంగం అని జవాబు చెప్పారు.

ఆర్. ఎస్. ఎస్. కార్య కలాపాలతో సంబంధం ఉండటం ప్రభుత్వోద్యోగులకు అనర్హత కాదని మైసూరు ఉన్నత న్యాయ స్థానం యిచ్చిన తీర్పు దృష్ట్యా కూడా ప్రభుత్వం తాజాగ లోగడ జారీ చేసిన ఆదేశాలను మార్చనవసరం లేదని శ్రీ చవాన్ అన్నారు. ప్రభుత్వోద్యోగులు ఆర్. ఎస్. ఎస్. కార్యకలాపాలతో సంబంధం పెట్టుకున్నట్లయితే అది రాజకీయ చర్యలకు పూనుకున్నట్లుగానే పరిగణింప బడుతుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి వున్నది.

దేశంలో జాతీయ సమైక్యతకు భంగం కలిగించే సంస్థల కార్యకలాపాలపై ప్రధాని హోం మంత్రి అప్పుడప్పుడు చర్చించటం జరుగుతున్నదని, ఆర్. ఎస్. ఎస్. కార్యకలాపాలు కూడా చర్చించటం జరిగిందని, యిట్టి చర్యలు ఆందోళన కలిగించటంలో ఆశ్చర్యం లేదు అని శ్రీ చవాన్ అన్నారు.

రాజ్యాంగసవరణకు నాథ్‌పాయ్ బిల్లు

పార్లమెంటరీ కాంగ్రెస్ కార్యవర్గం మద్దతు

కొత్త పరిశీలక సంఘానికి నివేదనకు సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకే వుండాలని కోరుతున్న శ్రీ నాథ్‌పాయ్ రాజ్యాంగ సవరణ బిలును బలపర్చాలని పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కేంద్ర సమితి నిర్ణయాన్ని కార్యవర్గం నేడు సమర్థించింది.

ఈ అంశంపై వచ్చిన వివిధ అభిప్రాయాలను సమన్వయ పర్చి సమగ్రమైన ఒక బిల్లును నిర్మాణంచేయడానికై సంయుక్త సంఘం పరిశీలన జరిగిన యీ బిల్లును మళ్ళీమరొక సంయుక్త పరిశీలక సంఘానికి నివేదించాలని పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

ప్రభుత్వం నిర్మించిన నష్టపరిహారం న్యాయసమ్మతంకాదని యిటీవల సుప్రీం కోర్టు తీర్పు యిచ్చినప్పటికీ శ్రీ నాథ్‌పాయ్ బిల్లును ప్రభుత్వం బలపర్చాలని కార్యవర్గం భావిస్తున్నది.

ప్రత్యేకంగా చట్టం చేయవలసిన అవసరం లేని కొందరు సభ్యులు వాదించారు. అయితే న్యాయశాఖమంత్రి శ్రీ గోవిందమీనన్ ప్రసంగిస్తూ ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగాన్ని సవరించే విషయంలో ఉన్నతాధికారంగలవాడు పార్లమెంటా లేక సుప్రీంకోర్టా అన్నదే యిప్పుడు పరిశీలనాంశమని వివరించారు.

సమావేశానికి ప్రత్యేక ఆహ్వానంపై హాజరైన శ్రీ చవాన్ యీ బిల్లును కొత్త పరిశీలక సంఘానికి నివేదించాలని సూచించగా దానిని అంగీకరించారు.

రాజ్యాంగ సవరణ కేవలం పార్లమెంటు బాధ్యతేగాక, శాసన సభలలో సగం సభలైనా ఒప్పుకొంటేనేగాని రాజ్యాంగాన్ని సవరించరాదన్న సంయుక్త విచారణ సంఘం అభిప్రాయం పై గూడ చర్చ జరిగింది. దీనిపై సభ్యులు భిన్నభిప్రాయాలు వ్యక్తపరచారు. చివరకు యీ అంశాన్ని కూడ కొత్తగా ఏర్పాటు చేయబడ్డ సంయుక్త పరిశీలక సంఘానికి వదలి వేయాలని నిర్ణయించారు.

ఈ అంశంపై నిన్న కేంద్రమంత్రివర్గం చర్చ జరిపింది. రాజ్యాంగ సవరణ విషయంలో రాష్ట్రాలకు జోక్యం వుండరాదని మంత్రివర్గం అభిప్రాయ పడింది.

రాజ్యాంగ సవరణలో పార్లమెంటుకు తగుగా శేని అధికారాలు వున్నట్లు ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు.

నేటి చర్చలో కేంద్రమంత్రి శ్రీ కె.కె. షా, శ్రీ ఎస్. ఎస్. మిశ్రా, శ్రీమతి సుచేతా కృపలాని, శ్రీమతియశోదారెడ్డి కూడ పాల్గొన్నారు.

జాగ్రత్తగా ఆలోచించి ఒక నిర్ణయం చేయాలని ప్రధాని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

సమైక్యను విరమించండి

విద్యార్థులకు కార్యాచరణ సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, ఫిబ్రవరి 21— శ్రీ కృష్ణకుమార్ చేసిన ప్రకటన ననుసరించి తాము విజయవాడ సదస్సుకు వెళ్లడం జరిగిందని, సభకు కాకినాడ వైద్య కళాశాల విద్యార్థి ప్రతినిధి శ్రీ ప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగిందని ఆంధ్ర. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

విజయవాడలో సదస్సు జరిగిన తీరు తెన్నులను వివరిస్తూ, విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు, కమ్యూనిస్టు కార్యకర్తలు, వారి మద్దతుతో మరి కొందరు వేదికపైకి చేరి చివరకు ఏ విధంగా సభను చిన్నాభిన్నం చేసిందీ వారు పేర్కొన్నారు.

నాటి రాత్రి ఎనిమిది గంటలకు పటమటలోని సర్వోత్తమ భవనంలో విద్యార్థి ప్రతినిధుల సమావేశంలో పాల్గొనడానికి తాము వెళ్లామని, 10 గంటల వరకు సభ ప్రారంభం జరుగలేదని ఆయన పేర్కొన్నారు.

సభలో ప్రవేశించడానికి కమ్యూనిస్టు కార్యకర్తలు ఏ విధంగా అవాంతరాలు కల్పిస్తూ వచ్చిందీ వివరిస్తూ సమావేశంలోకి వివిధ కళాశాలలోని ఫెడరేషన్ నాయకులను, వారి మద్దతుదారులనుమాత్రమే ప్రవేశించనీయడం జరిగిన అంశాన్ని ఆయన వివరించారు.

కమ్యూనిస్టులం పాస్తగతమైన విద్యార్థి సదస్సుప్రతినిధులు ప్రాతినిధ్యంవహించజాలదని నిర్ణయిస్తూ జిల్లా పరిషత్ లలితా కృపాలో సమావేశమైన వారంతా భావించడం జరిగిందన్నారు.

విద్యార్థి సోదరులందరు సమ్మెను విడనాడి కళాశాలలకు వెళ్లవలసిందిగా విద్యార్థి కార్యాచరణ సంఘం తరపున తాము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధికి కేంద్రం పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: కేంద్ర పథకం క్రింద కాకినాడ రేవును అభివృద్ధి చేయడం జరుగుతుందని రవాణా, నౌకాశాఖ ఉపమంత్రి శ్రీ ఇక్బాల్‌సింగ్ నేడు లోకసభలో చెప్పారు. రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించి పథకం ఖరారు చేయడం జరుగుతుంది.

ఆంధ్రలో కాకినాడతోసహా ఏడు చిన్న రేవులు ఉన్నాయి. వీటి అభివృద్ధి బాధ్యత రాష్ట్రప్రభుత్వానిది. ప్రతి రాష్ట్రంలోను ఒక చిన్న తరహా రేవును కేంద్ర పథకం క్రింద అభివృద్ధి పరుస్తారు. కాకినాడ రేవు ఆ పథకం కింద ఎన్నికైంది. భారతదేశంలో 173 చిన్న తరహా రేవులు ఉన్నాయి.

సభలు-సమావేశాలు

22వ తేదీ సాయంత్రం 6—30 గంటలకు శ్రీ కనకదుర్గ కళావేదిక (విజయవాడ) అధ్యర్యాన రైస్‌మిల్లర్స్‌హాలులో శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం కూచిపూడి బ్రాంచి— విజయవాడ వారిచే కూచిపూడినాట్యప్రదర్శనం జరుగుతుంది.

• • •

23వ తేదీ సాయంత్రం సూర్యాపేటలో శ్రీ పాటినికేతన్ (ఫ్రీఎంప్లాయిమెంటుఎక్సేంజి ఆఫీసు ఆవరణ)లో సంగీత కళానిధి శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి గాత్రకచ్చేరి జరుగుతుంది.

నాల్గవ ప్రణాళికలో లఘు పరిశ్రమలకు రు. 300 కోట్లు

—శ్రీ ఆర్. వెంకటామన్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: దేశంలో లఘు పరిశ్రమల అభివృద్ధికై నాల్గవ ప్రణాళికలో రు 300 కోట్లు కేటాయించాలని ఆలోచిస్తున్నట్లు ప్రణాళికా సంఘంలో పరిశ్రమల విభాగం సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడిచ్చట పేర్కొన్నారు.

రెండవ ప్రణాళికారంభం నుండి యింత వరకు లఘుపరిశ్రమల రంగానికి కేటాయించిన మొత్తం నాల్గవ ప్రణాళికలో కేటాయించదలచిన మొత్తానికి సమానమని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

లఘు పరిశ్రమల రంగానికి ఋణ సౌకర్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో శ్రీ వెంకట్రామన్ ప్రసంగిస్తూ ప్రయివేటు రంగం చిన్న తరహా పరిశ్రమలకు 500 కోట్ల రూపాయలు ఖర్చు చేయగలదని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

పరిశ్రమలలో వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో చిన్న పరిశ్రమలకు కావలసిన ఆర్థిక సహాయం చేయటానికి ప్రణాళికా సంఘంలోని విభాగాలు కృషి చేస్తున్నట్లు శ్రీ వెంకట్రామన్ అన్నారు. ఈ విభాగాలు నివేదికలు జాతీయ అభివృద్ధి మండలి సమావేశాలకు ముందు సిద్ధం కాగలవని ఆయన అన్నారు.

అవసరమైనంత ఋణ సౌకర్యం లభ్యమై వెనుకబడిన ప్రాంతంలో కూడ చిన్న తరహా పరిశ్రమలు విరివిగా ఏర్పాటు చేయటానికి నాల్గవ ప్రణాళికా కాలంలో వీలుకలుగుతుందని ఆయన అన్నారు.

'వల్కి' వివాదం కేసుపై డివిజన్ బెంచి తీర్పు

హైకోర్టు అడ్వొకేట్‌ల సంఘాధ్యక్షుని ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: ముల్కీ నిబంధనల కేసుపై డివిజన్ బెంచి ఇచ్చిన తీర్పు అత్యంత క్లిష్టమైన సమస్యకు సంతృప్తికరమైన పరిష్కారాన్ని ఇచ్చిందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్‌ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. రావు మూర్తి నేడు పేర్కొన్నారు.

ప్రభుత్వోద్యోగుల-చట్టంలోని (1957) సెక్షన్ 3 కు, ముల్కీ నిబంధనలకుకూడా వర్తించే ఈ తీర్పు ఆంధ్రప్రాంత వాసులకు తెలంగాణా ప్రాంతవాసులకుకూడా సంతృప్తి కరంకాగలదని ఆయన అన్నారు.

ఉద్యోగులకు ఇబ్బంది రారాదన్న హైకోర్టు నిర్ణయం సరియైనదని, దానిని ప్రభుత్వం అంగీకరించటంముదావహమని శ్రీ రామమూర్తి అన్నారు.

రాజకీయపక్షాల నాయకులు రాష్ట్రములో పరిస్థితులను శాంతి భద్రతలు చెలకొనేలా తీర్చిదిద్దాలని విద్యార్థులు తిరిగి క్లాసులకు హాజరవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడ ఐ.టి.ఐ. లో మార్చి 5 వరకు సమ్మె

విజయవాడ ఫిబ్రవరి 21: ఐ.టి. ఐ. ఆర్గనైజర్లు శ్రీ రామనాథబాబు, వివేకానంద గారలు, ఐ. టి. ఐ.లో మార్చి 5 వరకు సమ్మె జరుగుతుందని, అసెంబ్లీలో చర్చలు టపాసులు పెట్టుకుని సమ్మె కొనసాగించడమూ మానడమూ అన్నది తరువాత నిర్ణయించబడుతుందని తెలుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఐ. టి. ఐ. విద్యార్థులందరు సమ్మె చేయాలని, ప్రస్తుత పరిస్థితిని జాగ్రత్తగా ఆలోచించి, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకత్వం నిర్దేశించిన మార్గాన్ని అనుసరించాలని వీరు విజ్ఞప్తి చేశారు.

2 హత్యలు చేసిన వ్యక్తి ఆత్మహత్య

భార్య శీలాన్ని శంకించిన గ్రామీణుని దురంతం

హైదరాబాద్, ఫిబ్రవరి 21: గరికపాడు గ్రామంలో భార్య శీలాన్ని శంకించిన వ్యక్తి ఆమెను, కర్ల నారాయణ అనే వ్యక్తిని కత్తితో పొడిచి తానుకూడాపొడుచుకున్నాడు. ముగ్గురూ దుర్మరణం పాలైనారు. ఖమ్మంజిల్లా గ్రామములో ఈ దుర్ఘటన సోమవారంనాడు జరిగింది. (యు.ఎన్.ఐ.)

తెలంగాణాలో మళ్లీ తీవ్ర ఆందోళన

(1 వ పేజీ తరువాయి)

స్టేషనుకు సంబంధించిన ఆస్తి కొంత నష్టమైనదని దక్షిణ మధ్య రైల్వే సమాచారం తెలియజేస్తున్నదని, ఒక రైలులో ఎక్కి అనేక చోట్ల దానిని నిలుపు చేశారని బొలారం—ఆల్వాల్ మధ్య రైలుబండివాక్యూమ్ హోసు పైపులను లాగి వేశారని 40 నిముషాలసేపు బండిని ఆపివేశారనికూడా రైల్వే ప్రకటన తెలుపుతున్నది. సికింద్రాబాద్ బండిని కురుమర్రి స్టేషన్ వద్ద కొంత సేపు విద్యార్థులు ఆపివేశారు.

సికింద్రాబాద్‌లో మహబూబ్ కాలేజి ఉన్నత పాటశాల విద్యార్థులు తరగతులలోనుంచి బయటకు వచ్చి, నిరసితంగా రాళ్లు విసురుతుండగా ప్రిన్సిపాల్ శ్రీ ఇ. వీరస్వామి పాటశాలను నేటికి మూసివేశారు. ఈ పాటశాల వద్ద కొందరు బస్సు ప్రయాణికులు గాయపడ్డారు. వెంటనేఅక్కడికివచ్చిన పోలీసులు వారిని తరిమికొట్టినతర్వాతపరిస్థితి ప్రశాంతపడింది.

కడపజిల్లాలో ప్రొద్దుటూరు కళాశాల మినహా మిగిలిన విద్యా సంస్థలన్నీ నడిచేస్తున్నాయి. ప్రొద్దుటూరు కళాశాల మూసివేయబడిందని, చిత్తూరు, కాళహస్తి, తిరుపతులలో విద్యార్థులు సమ్మె చేస్తున్నారని ఇక్కడకు చేరిన ఒక పోలీసు వర్తమానం తెలుపుతోంది. ఇంతకు మించి ఆంధ్ర ప్రాంతంలో జరుగుతున్న ఆందోళన గురించి ఏ ఏ విధమైన సమాచారం ఇక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి రాలేదు.

అత్తిలి వద్ద రైళ్ళ అడ్డుకాయింపు

దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసిన ఒక ప్రకటనలో విజయవాడ డివిజన్‌లో అత్తిలి రైల్వేస్టేషన్‌లో రెండు వందలమంది విద్యార్థులు సిగ్నలింగ్ సామగ్రితో జోక్యం చేసుకొని పూరి—హైదరాబాద్ ప్యాసింజర్ రైలును 70 నిముషాల సేపు ఆపివేశారని తెలుపుతోంది.

ఈ స్టేషనులోనే విద్యార్థులు మద్రాసు కాకినాడ సర్కార్ ఎక్స్‌ప్రెస్‌నుకూడా 20 నిముషాలసేపు ఆపు చేశారు.

ఇదిలా ఉండగా నగరంలో పాటశాలల్లో విద్యార్థుల హాజరు 40 నుంచి 50 శాతం వరకు ఉంటుందని మాత్రం విద్యాశాఖ ప్రతినిధి తెలియజేశారు. కళాశాలలు అన్నీ మామూలుగానే పనిచేశాయి.

యు.ఎన్.ఐ ఏలేశ్వరి ఇలా వ్రాస్తున్నాడు

హైదరాబాద్ సమీపంలోని ఉందానగర్ స్టేషన్‌పై 200 మంది విద్యార్థులు రాళ్లు రువ్వారు. కిటికీ అద్దాలు పగులగొట్టారు. ద్రోణాచలం—సికింద్రాబాద్ బండిని మహబూబ్‌నగర్‌జిల్లా కరుమ్యూ స్టేషన్‌లో 8నిముషాలపాటు 150మంది విద్యార్థులు ఆపివేశారు. నగర శివార్లలో నడిచే ఒక రైలు బండిని బోలారం ఆల్వాల్‌స్టేషన్ల మధ్య అనేక చోట్ల 41 నిముషాలసేపు ఆపివేశారు. వాక్యూం గొట్టాన్ని తొలగించారు.

ఆంధ్రప్రాంతంలో 200 మంది విద్యార్థులు అత్తిలి స్టేషన్‌లో సిగ్నలింగ్ పరికరాలను కొంత పాడుచేశారు. పూరి—హైదరాబాద్ ప్యాసింజరు బండిని 20 నిముషాలసేపు ఆపివేశారు. మద్రాసు—కాకినాడ సర్కార్ ఎక్స్‌ప్రెస్‌నుకూడా అదే స్టేషనులో 21 నిముషాల సేపు ఆపివేశారు.

నూజివీడులో సమ్మె

నూజివీడు, ఫిబ్రవరి 21: ఇక్కడ కళాశాల విద్యార్థులు, హైస్కూలు విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి తాత్కాలిక అడ్వొకేట్ జనరల్‌గా నియామకం

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 21: సెలవు మీద వెడుతున్న శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం గారు సెలవులో వున్నంతకాలం అడ్వకేట్ — జనరల్‌గా వ్యవహరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ పి. రామచంద్రారెడ్డి (ప్రభుత్వ న్యాయవాది) నియమించింది.

శ్రీ రామచంద్రారెడ్డి నేడు అడ్వొకేట్—జనరల్ పదవి బాధ్యతలను స్వీకరించారు.

విశాఖపట్నం, ఫిబ్రవరి 21: ఇక్కడ ఎ.వి.ఎన్. కళాశాల హైస్కూలు విద్యార్థులు కూడా ఇవాళ సమ్మె చేశారు. ఎ. వి. ఎన్. కళాశాల, తదితర విశ్వవిద్యాలయ కళాశాల విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు. ఎ. వి. ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రామమూర్తి, సమ్మె చేస్తున్న విద్యార్థులు నచ్చచెప్పి విద్యాలయాలకు పంపేట్లు చేసేందుకుగాను, తరిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నానని చెప్పారు.

బలము మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి



వాటర్‌బరీస్ కాంపౌండ్—అత్యంత నమ్మకమైన టానిక్

వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్

WH 7987 TL

ఆహారోత్పత్తిని పెంచండి

క్రాంప్టన్-యస్ యఫ్ పంపు సెట్టులు మరియు క్రాంప్టన్ స్టార్టర్లతో



క్రాంప్టన్-యస్ యఫ్ పంపుసెట్టులు: సామర్థ్యంగా ఎట్టి ఒడుదుడుకులు లేకుండా పని చేయుటకు డిజైనుకావింపబడి. క్రాంప్టన్ స్టార్టర్లతో మీ పొలాలకు నీరు పెట్టుకోడానికి విశిష్టమైనవి. అతికక్కువ ఖర్చుతో నిర్వహించవచ్చు. రిపేరీలుండవు. సాధారణ జాగ్రత్తతో విడిభాగాల పరియాయింపు అవసరముండదు.

సర్టిఫికెట్లు లభించాయి

మీ ప్రమోషన్ కొరకు ఇండియా అంతటా ఏజెంట్లు కావలెను. వివరములకు: రాజేశ్వరీ ఇండస్ట్రీస్, నారాయణపురం విద్యుత్ బల్బు

శరణార్థుల పునరావాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : గత సంవత్సరం నూర్పు లాభులకు పాకిస్తాన్‌నుంచి వచ్చిన శరణార్థుల పునరావాసానికి భారత 482.56 కోట్లు ఖర్చుపెట్టి.ది. 68- 69బడ్జెట్‌లో పునరావాసం మీద 27.12 కోట్లు [illegible] కేటాయించారు.



రక్షణలు అమలు జరుపుతామన్న హామీ తెలుగువారికి కల్గించాలి

ఉచ్చన్న హెచ్చరిక: ప్రస్తుత నాయకత్వంలో మార్పు అవసరమని సూచన

విజయవాడ, ఫిబ్రవరి 21 : తెలంగాణా ఉద్యోగనను నిష్పక్షికంగా పరిశీలించి వాస్తవమైన ఆచరణయోగ్యమైన పరిష్కారాన్ని అనుసరించాలని శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ బి. ఉచ్చన్న పేర్కొన్నారు.

అధికారంలో ఉన్నవారిపట్ల తెలుగువాడుకు (తెలంగాణా) అన్యాయం జరిగిందన్న అంశంలో ఎట్టి అనుమానాలేదు. హామీ యిచ్చిన రక్షణలు అమలు పరచి ఉన్నట్లయితే తెలుగువాడు ప్రాంతంలో అగిసంతి అభివృద్ధి ఉండేదని శ్రీ ఉచ్చన్న తాను విశ్వాసంగా పేర్కొన్నారు. మరి అయిదు సంవత్సరాలు పాడిగించబడిన ప్రస్తుత పరిస్థితి ఏర్పడేదికాదు.

తెలుగువాడులో ఉద్యమం ఆరంభమైనప్పుడు జనవరి 19న జరిగిన అఖిల పక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటిని అమలు పరచడంవల్ల తెలుగువాడు ప్రజలలో గల అనుమానాలు నివృత్తి కాగలవని భావించడం జరిగింది. ఈ భావనలో మేము ఆ ఒప్పందానికి దోహదం చేశాము. ఆ ఒప్పందం వల్ల ప్రస్తుతముఖ్యమంత్రిలోను, ఆయన మంత్రివర్గ సహచరులలోను విశ్వాసం కలుగ చేయడానికిమారుగా ఉభయప్రాంతాలలోను ఆందోళనను రేకెత్తించిందన్నారు. దోపిడులు, అత్యాచారాలు, గృహదహనాలు జరిగాయి. తెలుగువాడు ప్రజలలో గల అనుమానాల నివృత్తి చేసి భావసమైక్యతను నెలకొల్పడానికి చేసిన యత్నం విచ్ఛిన్నమైంది.

జనవరి 19 ఒప్పందం అనుమానాలను తొలగించి ఉభయ ప్రాంతాల మధ్య గల లగాధాన్ని మరింతగా చేసేటట్టున్నారు. తెలుగువాడు ప్రజలలో గల అనుమానాలు అసంతృప్తి ఎంతగాఢమైనవో వీటివల్ల తెలుస్తున్నట్టన్నారు.

ప్రస్తుత నాయకత్వాన్ని ఆమోదించే స్థితిలో తెలుగువాడు ప్రజలు లేకపోవడానికి ప్రత్యేక తెలుగువాడు నినాదమే ప్రధానంగా ఆయన పేర్కొన్నారు.

భావ సమైక్యతకు మరింత భంగం జరుగకముందే బాధ్యులు వాస్తవాన్ని గుర్తించాలి. పదవులలో ఉన్నవారు తప్పక రక్షణలను అమలు పరుస్తారన్న విశ్వాసం తెలుగువాడు వారికి కలిగించాలి అని శ్రీ ఉచ్చన్న అన్నారు. అప్పుడే ప్రత్యేక తెలుగువాడు నినాదం అంతరించి ఆంధ్రప్రదేశ్ ఐక్యతను పాటించడం జరుగుతుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యతను పరిరక్షించడానికి ఎట్టి బాధ్యం లేకుండా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని అన్నారు. తెలుగువాడు ప్రజల విశ్వాసం చూరగొన్న కొత్త ముఖ్యమంత్రి ఎన్నిక కావాలన్నారు.

అందులపర్వతారోహణ

లాయిడోకిటోక, కీన్యా, ఫిబ్రవరి 21 : ఆఫ్రికాలోకెల్లా ఎక్కువ ఎత్తైన శిఖరమైన కిలిమంజారో శిఖరాన్ని అంధులైన ఏడుగురు ఆఫ్రికన్లు నేటి మధ్యాహ్నం అధిరోహించారు. 18635 అడుగుల ఎత్తుగల ఈ పర్వతాగ్రంపై అగ్నిపర్వత బిలం అంచుకు వారు చేరుకున్నారు.

బియ్యం దిగుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఒర్మా, థాయిలాండ్, ఆస్ట్రేలియా లాటిన్ దేశాలనుంచి లోగడ అంచనా వేసినదాని కంటే మరికొంత బియ్యం దిగుమతి చేసుకోవచ్చునని ఆహార, వ్యవసాయ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సూచించారు.

ఆహార మండలాల మధ్య ఆంక్షలలో మార్పు ఉండబోదు

లోక్‌సభలో కేంద్ర ఆహారశాఖ సహాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఆహార ధాన్యాల ధరలు మొత్తం మీద కాస్త మెరుగుగానే ఉన్నాయి. ప్రస్తుతం ఆహార మండలాల మధ్య గల ఆంక్షలను మార్పు చేయుగల అవకాశాలే మీరేమని ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. షిండే నిన్న లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

అయితే ఆహార విధానాన్ని వచ్చే రబీ సీజన్ కాలంలో రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమీక్ష చేయుగలరని మంత్రి సభ్యుడు శ్రీ రాజేంద్ర బారువాకు జవాబు చెప్పుతూ వివరించారు.

కేంద్రం వద్ద, రాష్ట్రాలలోను బియ్యం, గోధుమ, యితర ముఖ్య ఆహార ధాన్యాల నిల్వలు సుమారు 40 లక్షల టన్నులని మంత్రి సభ వారికి తెలియ జేశారు.

రైతుల ప్రయోజనాలకు మండలాల మధ్య వున్న ఆంక్షలు ఇబ్బంది కలిగిస్తున్నాయని, శ్రీ జె. యమ్. రోబో ప్రభు అన్నపుడు ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం యీ వాదాన్ని అంగీకరించలేదు. ఈ ఆంక్షలు దొంగరవాణాను ప్రోత్సహిస్తున్నాయన్న మాటను ఆయన అంగీకరించలేదు. బియ్యం, గోధుమల విషయంలో తప్ప తతిమ్మా ఆహార గింజల విషయంలో వీలైనప్పుడల్లా ఆహార మండలాల మధ్య ఆంక్షలను తొలగిస్తూనే వచ్చామని శ్రీ జగ్‌జీవన్‌రాం పేర్కొన్నారు. అయితే యీ విధంగా ఆంక్షలు తొలగించినందువల్ల ప్రత్యేకించి ప్రయోజనమేమీ జరగకపోయిందని కూడా మంత్రి అన్నారు.

ట్రాన్సిస్టర్‌ను నెలసరి రు. 10/— ల వాయిదాలమీద పొందండి
సంకోచ మెమ్మదైన సంకోచ మవసరం లేదు. మాడల్ స్వరాంతే "వాల్ట్ వాయిస్". 3 బాండ్లు, ప్రపంచంలోనే గొప్ప అద్భుతమైన ఫ్రైట్‌లాంగ్‌తో, ప్రతి గ్రామమునకు, పిలిచి పంపవచ్చును. వివరాలకు:
WRITE YOUR LETTER TODAY
ALLWORLD AGENCY KALYANPURA DELHI-6

పండితులు డి.గోపాలాచార్యులవారి
అరుణా
స్త్రీల ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100-జి.సి.రోడ్, మదరాసు-17.

జెనీవా ఒప్పందాలపై విభిన్న వ్యాఖ్యలు

వియత్నాం సమస్యపై శాంతి చర్చల తీరు

పారిస్, ఫిబ్రవరి 21: వియత్నాం సమస్యను గూర్చి విస్తృతప్రాతిపదికపై పారిస్‌లో జరుగుతున్న శాంతి చర్చలలో 1954 జెనీవా ఒప్పందాల నిన్న ప్రాముఖ్యం వహించాయి. అయితే యీ ఒప్పందాలపై విభిన్నమైన వ్యాఖ్యానాలు వచ్చాయి.

విదేశీ సైనిక దళాల ఉపసంహరణపై "చిత్తశుద్ధితో చర్చలు జరిపి ఉభయత్రా తీసుకొనదగు చర్యలను గూర్చి ఒక ఒప్పందానికి రావలసిఉన్నదని"ని అమెరికా ప్రతినిధి శ్రీ కాబట్‌లాడ్జి వాదించగా దక్షిణ వియత్నాంలో అమెరికా, దాని "ఉపగ్రహరాజ్యాల" సైనిక దళాలను ప్రవేశపెట్టడం జెనీవా ఒప్పందాలను పూర్తిగా ఉల్లంఘించటమే"నని ఉత్తర వియత్నాం ముఖ్యప్రతినిధి శ్రీ గ్యువాన్ తూయ్ నొక్కి చెప్పారు.

శ్రీ లాడ్జి జెనీవా ఒప్పందాలోని ప్రధానాంశాలను ప్రస్తావించి, 17వ అక్షాంశరేఖవద్ద ఒక తాత్కాలిక సైనిక సరిహద్దును ఉత్తర, దక్షిణ వియత్నాంల మధ్య నిస్సైనిక మండలాన్ని ఇవి ఏర్పాటుచేసినవన్నారు. సైనిక సరిహద్దు శాశ్వతమైనదికాదు. ప్రజలస్వేచ్ఛాయుతనిర్ణయంద్వారా శాంతియుతంగా వియత్నాం ఏకీకరణజరిగేవరకు సైనిక సరిహద్దును నిస్సైనికమండలాన్ని గౌరవించాలని శ్రీ లాడ్జి అన్నారు.

అంతేకాక వియత్నాంలో ప్రత్యర్థి సైనిక దళాల పోరాటం విరమించాలని ఒక ప్రాంతం మరొకప్రాంతంవ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడం, దురాక్రమణ జరపడం తగదనీకూడా జెనీవా ఒప్పందాలు సూచిస్తున్నవనీ కూడా ఆయన అన్నారు. ఈ అన్ని అంశాలపైన తాము యుదపిత్తమైన ప్రతిపాదనలు చేశామనీ, పరిష్కారానికి రావడంలో సైనిక సమస్యలకు ముఖ్యంగా సైనిక దళాల ఉపసంహరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నట్లు ఉభయ వర్గాలు అంగీకరించినట్లు కనిపిస్తుందనీ ఆయన వివరించారు.

సమావేశమందిరంవిడచివెళ్లేముందుఉభయ ప్రతినిధివర్గాల నాయకులు సంక్షిప్తంగా పత్రికాప్రకటనలు చేశారు.

దక్షిణ వియత్నాంనుంచి అమెరికా దాని మిత్రరాజ్యాల సైనికదళాలు నిర్నిబంధంగా వైదొలగాలని తాము యిచ్చిన పిలుపును ఉత్తరవియత్నామీ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ తూయ్ పునరుద్ఘాటించారు.

"జెనీవా ఒప్పందాలపై అమెరికా దాన్ని, ప్రతిపాదనలను నేను పూర్తిగా తిరస్కరించాను. దక్షిణ వియత్నాంలోను ప్రపంచంలోని తదితర రాజ్యాలలోను అమెరికా అనుసరిస్తున్న నూతన వలస విధానాన్నిబట్టి బయబు చేశాను"అని ఆయన వివరించారు.

జాతీయ విమోచన సంఘటన ముఖ్యప్రతినిధి శ్రీ ట్రాన్ బుకీమ్ మాట్లాడుతూ అమెరికా ఒకవంక యుద్ధం కొనసాగిస్తూనే జెనీవా ఒప్పందాలను గూర్చి మాట్లాడుతున్నదనీ, ఈ పరిస్థితులలో సమావేశం కొనసాగడం కష్టమనీ అన్నారు.

మళ్ళీ వచ్చేవారంలో సమావేశం జరుగుతుందని చెప్పడం మినహా నేటి సమావేశాన్ని గూర్చి తాము చెప్పగలిగిందేమీ లేదని అమెరికా ముఖ్యప్రతినిధి శ్రీ కాబట్‌లాడ్జి అన్నారు.



'ఇప్పుడు సబ్బులలో శ్రీమంత శృంగార తిలకం లక్స్'
అంటున్నది సినిమాతార కాంచన
కొత్త లక్స్‌లో అమూల్యమైన కొత్త పరిమళం మరియు అంతర్జాతీయ కొత్త రూపు గలదు
LUX
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్టమైన ఉత్పత్తి
లింటాస్ - LTS. 221 M-145 TL

'ప్రధాని' నిమిత్తం పెద్ద భవనం

తమకోసరం కాదని ఇందిరాగాంధీ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : తాను వేరే పెద్ద ఇంట్లో ఉండాలనే ఇష్టంచేత కొత్తగా నివాస భవనాన్ని కట్టించుకొనటం లేదనీ, ఇప్పుడు నిర్మాణంలోగల ప్రధాని నివాస భవనం అనేది భారత ప్రధానమంత్రులందరికీ నివాస భవనం కాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు. తనకోసం పెద్ద ఇల్లు కట్టించుకోడం అనే వ్యాఖ్యపై ఆమె కొంత చలించారు. ఆవేశంగా పై విషయాన్ని ఆమె ప్రకటించారు. జనసంఘ నాయకుడు బలరాజ్ మధోక్, ఎస్.ఎస్.పి. నాయకుడు మధులిమాయేలు ఇరువురు మధ్య మధ్య అడ్డు చెప్పబోతున్నా లెక్కచేయక ప్రధాని "తన మట్టుకు తాను చిన్న ఇంట్లో ఎంతో ఆనందంగా హాయిగా ఉన్నాన"ని పేర్కొన్నారు. దాని తరువు చూడవచ్చేవారికి అనేకులకు ఇది చాలా ఇబ్బంది కలిగిస్తున్నదని, పలువురు ఆమె వేరే పెద్ద భవనంలోకి మారవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారని ప్రధాని వివరించారు. ఒక్క ఎస్.ఎస్.పి. తప్ప తతిమ్మా పార్టీల వారంతా తమను వేరే పెద్ద భవనంలోకి మారమనిచెప్పారని ఆమెఅన్నారు.



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad Phone Vijayawada 5667 - 5226